జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
శనివారం 7 నవంబర్ 2026
పేజీలు : 8

కార్మికుల సమస్యల పరిష్కారంలో

ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలి





కోటపల్లి అభివృద్ధికి రూ.1.60 కోట్లతో

పలు పనులకు శంకుస్థాపన





విద్య, వైద్యం, సంక్షేమం, గ్రామీణ మౌలిక వసతులే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రాధాన్యత

కోటపల్లిలో విద్యార్థులకు బ్రేక్‌ఫాస్ట్ పథకం అమలు చేస్తాం.. నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందిస్తాం

మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి

ప్రత్యేక ఎస్టీ కమిషన్ ఏర్పాటు నిర్ణయం హర్షణీయం



గిరిజనుల హక్కుల పరిరక్ష ణకు ప్రత్యేక కమిషన్ అవ సరం

మాజీ ఎంపీ రాజ్ గోండు సే వాసమితి రాష్ట్ర అధ్యక్షుడు సోయం బాపూరావు

ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 6,(ప్రజా జ్యోతి) తెలంగాణలో గిరిజనుల హ క్కుల పరిరక్షణ, స్వయం ప్ర తిపత్తి కోసం ప్రత్యేక ఎస్టీ క మిషన్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయిం చ డం పట్ల గిరిజనుల హర్షం వ్యక్తం చేస్తున్నారు.

క్షేత్రస్థాయి పర్యటనతో పాలనా వ్యవస్థపై సమగ్ర అవగాహన పొందాలి



కార్మికుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలి

పెండింగ్‌లో ఉన్న 250 మంది డిపెండెంట్లకు వెంటనే ఉద్యోగ నియామక పత్రాలు అందించాలి

మెడికల్ బోర్డు నిర్వహించి 100 శాతం ఇన్వాలిడేషన్ చేయాలి టిబిజికేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి

మంచిర్యాల, 6, నవంబర్ (ప్రజాజ్యోతి): సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం, గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు నిర్లక్ష్య వైఖరిని వీడాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. శ్రీరాంపూర్ ఏరియాలోని సీహెచ్‌పీ వద్ద తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టిబిజికేఎస్) ఏరియా ఉపాధ్యక్షులు బండి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన బాయి బాట కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కేతిరెడ్డి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ సింగరేణి కార్మికులకు నాణ్యమైన పనిముట్లతో పాటు, విధి నిర్వహణలో వారి భద్రతకు అవసరమైన పర్సనల్ ప్రొటెక్టివ్ ఎక్విప్‌మెంట్ (పి.పి.ఈ) కిట్లను వెంటనే సమకూర్చాలని కోరారు. కార్మికుల ఆరోగ్యం, భద్రత విషయంలో యాజమాన్యం నిర్లక్ష్యం చేయకూడదన్నారు. సింగరేణి ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం, గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు నెలకు మూడు మెడికల్ బోర్డులు నిర్వహిస్తామని, 100 శాతం ఇన్వాలిడేషన్ కల్పిస్తామని హామీ ఇచ్చాయని గుర్తుచేశారు. అయితే ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం కార్మికుల పట్ల వారికి ఉన్న చిత్తశుద్ధిని స్పష్టం చేస్తోందని విమర్శించారు. గత నెలలో మెడికల్ బోర్డు నిర్వహించక పోవడంతో హయ్యర్ రిఫరల్‌కు వెళ్లిన కార్మికులతో పాటు, అనారోగ్యంతో బాధపడుతున్నవారు, మెడికల్ సిక్‌లో ఉన్న ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే మెడికల్ బోర్డు నిర్వహించి 100 శాతం ఇన్వాలిడేషన్ ప్రక్రియ చేపట్టి బాధిత కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న సుమారు 250 మంది డిపెండెంట్లకు ఎలాంటి జాప్యం లేకుండా వెంటనే ఉద్యోగ నియామక పత్రాలు అందించాలని ఆ ప్రక్రియను స్థానికంగానే పూర్తి చేయాలని కోరారు. కార్మిక కుటుంబాలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో నిర్లక్ష్యం తగదని స్పష్టం చేశారు. ఈ



కార్యక్రమంలో కేంద్ర జాయింట్ సెక్రటరీ పొగాకు రమేష్, బ్రాంచ్ కార్యదర్శి బుస్సా రమేష్, ఫిట్ సెక్రటరీ అందే రాజకుమార్, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ కాసారపు లక్ష్మణ్, అసిస్టెంట్ కార్యదర్శి శ్రీనివాస్ చారి, నాయకులు శ్రీనివాస్, ఓదేలు, సుమలత, గండి సమ్మయ్య, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బొగ్గు పెన్షన్ వ్యవస్థకు నిధుల కొరత శాపమా?

ఆదాయం కంటే పెరుగుతున్న పెన్షన్ వ్యయం..

ప్రతి నెలా నిధుల కోసం ఎదురుచూపులు!

వేలాది మందికి ఖాతాల్లో జమ కాని పెన్షన్లు

రూ.144 కోట్ల నిధుల లోటు ఉన్నట్లు సమాచారం

4.81 లక్షల మంది పెన్షనర్ల భవిష్యత్తుపై ఆందోళన

మంచిర్యాల, 6, నవంబర్ (ప్రజాజ్యోతి): భారత పారిశ్రామిక ప్రగతికి పునాదులైన బొగ్గు గని కార్మికులు తమ జీవితాలను పణంగా పెట్టి దేశానికి వెలుగులు అందించారు. భూగర్భ గనుల్లో ప్రాణాలకు తెగించి బొగ్గును వెలికితీసిన కార్మికులు పదవీ విరమణ అనంతరం ప్రశాంతంగా జీవించేందుకు ఆధారంగా ఉండాల్సిన పెన్షన్ వ్యవస్థ నేడు తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నట్లు కనిపిస్తోంది. ప్రతి నెలా రావాల్సిన పెన్షన్ కోసం వేలాది మంది రిటైర్డ్ బొగ్గు పరిశ్రమ ఉద్యోగులు, వారి కుటుంబ పెన్షనర్లు ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడటం ఆందోళన కలిగిస్తోంది. నవంబర్ 5వ తేదీ గడిచినా దేశవ్యాప్తంగా లక్షలాది మంది బొగ్గు పెన్షనర్ల ఖాతాల్లో పెన్షన్ జమ కాకపోవడం కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ (సీఎంపీఎఫ్) వ్యవస్థ పనితీరుపై అనేక ప్రశ్నలను లేవనెత్తుతోంది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం నవంబర్ నెల పెన్షన్ల చెల్లింపులకు సుమారు రూ.575 కోట్లు అవసరం కాగా, సీఎంపీఎఫ్ వద్ద అందుబాటులో ఉన్న నిధులు కేవలం రూ.431 కోట్లు మాత్రమే. దీంతో దాదాపు రూ.144 కోట్ల లోటు ఏర్పడినట్లు తెలుస్తోంది. మహానది కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్ నుంచి నవంబర్ 7న సుమారు రూ.40 కోట్లు అందనున్నాయని, మిగిలిన అవసరమైన నిధుల కోసం ఫండ్ మేనేజర్లను సంప్రదించినట్లు సమాచారం. అవసరమైన నిధులు సమకూరిన తర్వాత పెన్షన్ చెల్లింపులు ప్రారంభమయ్యే అవకాశం ఉందని చెబుతున్నారు.

ఆదాయం కంటే పెన్షన్ వ్యయమే అధికం

బొగ్గు పెన్షన్ నిధి ఆర్థిక పరిస్థితిని పరిశీలిస్తే సమస్య ఒక్క నవంబర్ నెలకే పరిమితమైనది కాదని అర్థమవుతోంది. బొగ్గు మంత్రిత్వ శాఖ 2025-26 వార్షిక నివేదికలో పేర్కొన్న గణాంకాలు కూడా ఆందోళన కలిగిస్తున్నాయి. 2025 ఏప్రిల్ నుంచి డిసెంబర్ వరకు పెన్షన్ నిధికి సుమారు రూ.4,200 కోట్లు జమ కాగా, 2026 జనవరి నుంచి మార్చి వరకు మరో రూ.1,400 కోట్లు వస్తాయని అంచనా వేశారు. మొత్తం వార్షిక ఆదాయం సుమారు రూ.5,600 కోట్లుగా లెక్కించారు. అంటే నెలకు సగటున రూ.467 కోట్లు మాత్రమే నిధికి అందుతున్నాయి. మరోవైపు, ఏప్రిల్ నుంచి డిసెంబర్ 2025 వరకు పెన్షన్ల చెల్లింపులకు సుమారు రూ.4,790 కోట్లు ఖర్చయ్యాయి. జనవరి నుంచి మార్చి 2026 వరకు మరో రూ.1,700 కోట్లు అవసరమని అంచనా వేశారు. దీంతో మొత్తం వార్షిక పెన్షన్ వ్యయం సుమారు రూ.6,490 కోట్లకు చేరుతోంది. అంటే నెలకు సగటున రూ.541 కోట్లు చెల్లించాల్సి వస్తోంది. ఈ గణాంకాలను పరిశీలిస్తే ప్రతి నెలా ఆదాయం, పెన్షన్ వ్యయం మధ్య సుమారు రూ.74 కోట్ల వ్యత్యాసం కనిపిస్తోంది. ఆదాయం కంటే ఖర్చు ఎక్కువగా ఉన్నప్పుడు పెన్షన్ నిధి ఆర్థికంగా ఎలా నిలదొక్కుకుంటుంది? ఈ అంతరాన్ని పూడ్చేందుకు శాశ్వత ఆర్థిక ప్రణాళిక లేకపోవడం భవిష్యత్తులో మరింత తీవ్రమైన సమస్యలకు దారితీయవచ్చనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.



4.81 లక్షల మంది పెన్షనర్ల భవిష్యత్తు ప్రశ్నార్థకం

జూన్ 2026 నాటికి సీఎంపీఎఫ్ పెన్షన్ లబ్ధిదారుల సంఖ్య 4,81,468కు చేరినట్లు అధికారిక సమాచారం వెల్లడిస్తోంది. వీరిలో సాధారణ పెన్షనర్లతో పాటు వితంతు, కుటుంబ పెన్షనర్లు కూడా ఉన్నారు. ఇంత పెద్ద సంఖ్యలో ఉన్న పెన్షనర్లకు ప్రతి నెలా నిర్ణీత తేదీన పెన్షన్ అందించడం సీఎంపీఎఫ్ బాధ్యత. పెన్షన్ అనేది ఎవరో ఇచ్చే దానం కాదు. ఉద్యోగ జీవితంలో కార్మికులు, యాజమాన్యాలు చట్టబద్ధంగా చెల్లించిన విరాళాల ఆధారంగా ఏర్పడిన సామాజిక భద్రతా హక్కు. వృద్ధాప్యంలో మందులు, వైద్యం, కుటుంబ అవసరాలు, నిత్యజీవిత ఖర్చుల కోసం పెన్షన్‌పైనే ఆధారపడే వేలాది కుటుంబాలకు ఒక్క రోజు ఆలస్యం కూడా ఆర్థిక ఇబ్బందులను కలిగిస్తుంది. ఇప్పటికే ఆగస్టు నెలలో కూడా బొగ్గు కంపెనీల నుంచి సకాలంలో వాటాలు అందక పెన్షన్ చెల్లింపులకు అంతరాయం ఏర్పడినట్లు సమాచారం. ఇప్పుడు నవంబర్‌లోనూ అదే పరిస్థితి పునరావృతం కావడం వ్యవస్థలోని లోపాలను స్పష్టంగా తెలియజేస్తోంది. ప్రతి నెలా పెన్షన్ చెల్లింపులకు అవసరమైన నిధుల సమీకరణలో ఇబ్బందులు ఎదురవుతుండటం పెన్షనర్లలో ఆందోళనను పెంచుతోంది.

ప్రభుత్వాలు, బొగ్గు కంపెనీలు బాధ్యత వహించాలి

బొగ్గు పరిశ్రమలో పనిచేసిన కార్మికుల సంక్షేమం కేవలం సీఎంపీఎఫ్ సంస్థ బాధ్యత మాత్రమే కాదు. బొగ్గు మంత్రిత్వ శాఖ, కేంద్ర ప్రభుత్వం, బొగ్గు కంపెనీలు కూడా సమాన బాధ్యత వహించాలి. కంపెనీలు తమ వాటాలను సకాలంలో జమ చేసేలా కఠినమైన పర్యవేక్షణ ఉండాలి. పెన్షన్ చెల్లింపుల కోసం అవసరమైన నిధులను ముందుగానే సమకూర్చే శాశ్వత విధానం రూపొందించాలి. ప్రతి నెలా నిధుల కోసం ఎదురుచూడటం, కంపెనీల నుంచి వాటాలు వచ్చిన తర్వాతే పెన్షన్లు చెల్లిస్తామనే పరిస్థితి కొనసాగడం ఆమోదయోగ్యం కాదు. పెన్షన్ నిధికి వచ్చే ఆదాయం, చెల్లింపులు, లోటు, పెట్టుబడుల వివరాలను పారదర్శకంగా ప్రజల ముందుంచాలి. నిధుల కొరతకు అసలు కారణాలను గుర్తించి సమగ్ర ఆర్థిక పునర్వ్యవస్థీకరణ చేపట్టాలి. అవసరమైతే కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ఆర్థిక సహకారం అందించాలి. అదేవిధంగా కనీస పెన్షన్ పెంపు, ద్రవ్యోల్బణానికి అనుగుణంగా డియర్‌నెస్ రిలీఫ్ (డీఆర్) కల్పన వంటి దీర్ఘకాలిక సమస్యలను కూడా పరిష్కరించాలి. ప్రస్తుతం పెన్షన్ అందుకోవడమే ప్రశ్నార్థకంగా మారుతున్న పరిస్థితుల్లో పెన్షనర్లకు సామాజిక భద్రత కల్పించడం ప్రభుత్వాల ప్రథమ కర్తవ్యం కావాలి. బొగ్గు గనుల్లో పనిచేసినప్పుడు కార్మికుల శ్రమ దేశానికి అవసరం. పదవీ విరమణ చేసిన తర్వాత వారి పెన్షన్ చెల్లింపులకు మాత్రం నిధుల కొరత కారణం చూపడం ఎంతవరకు సమంజసం? జీవితాంతం దేశ ఆర్థికాభివృద్ధికి చెమటోడ్చిన కార్మికులు వృద్ధాప్యంలో తమ హక్కైన పెన్షన్ కోసం ఎదురుచూడాల్సిన దుస్థితికి ముగింపు పలకాలి. పెన్షన్ అనేది ప్రభుత్వాల దయాదాక్షిణ్యాలపై ఆధారపడే సహాయం కాదు. అది కార్మికుల హక్కు, వారి జీవితకాల శ్రమకు లభించాల్సిన భరోసా. బొగ్గు కార్మికుల శ్రమకు గౌరవం ఇవ్వాలంటే వారి పెన్షన్‌కు భద్రత కల్పించాలి. ప్రతి నెలా నిర్ణీత తేదీన పెన్షన్ అందేలా కేంద్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాలి. పెన్షనర్ల జీవితాలతో ఆర్థిక ప్రయోగాలు చేయడం మానుకోవాలని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ విజ్ఞప్తి చేశారు.

ఈవీఎం గోదాం వద్ద పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయాలి

సీసీ కెమెరాలు నిరంతరం పనిచేయాలి..
నిర్లక్ష్యం వహించొద్దు



ఆసిఫాబాద్, నవంబర్ 6 ప్రజా జ్యోతి ఈవీఎం గోదాం వద్ద పటిష్ట భద్రతా బందోబస్తు ఏర్పాటు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె. హరిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఈవీఎం గోదాంను నెలవారీ తనిఖీల్లో భాగంగా సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా గోదాం వద్ద ఏర్పాటు చేసిన సీల్స్, రిజిస్టర్లు, సీసీ కెమెరాల పనితీరును తనిఖీ చేశారు. భద్రతా చర్యలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, సీసీ కెమెరాలు నిరంతరం పనిచేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఎన్నికల సామగ్రి భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వరాదని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు సాయి, శ్యాంలాల్, సీనియర్ అసిస్టెంట్ ముసాఫిర్ తదితరులు పాల్గొన్నారు.

సువార్త పత్రికలు పంచుతున్న మహిళలపై దాడి

ఘటనను ఖండించిన క్రైస్తవ సంఘాలు..
బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్



ఆసిఫాబాద్ నవంబర్ 6 ప్రజా జ్యోతి హైదరాబాద్ నగర నడిబొడ్డున సువార్త పత్రికలు పంచుతున్న ఇద్దరు యువతులపై ఓ వ్యక్తి దుర్భాషలాడుతూ దాడికి పాల్పడినట్లు వచ్చిన ఆరోపణలను కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా క్రైస్తవ సంఘాలు తీవ్రంగా ఖండించాయి. ఈ ఘటనపై క్రైస్తవ సమాజం ఆవేదన వ్యక్తం చేసింది. ఈ మేరకు శుక్రవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ వద్ద క్రైస్తవ సంఘాల ప్రతినిధులు తమ నిరసన, ఖండనను వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా దళిత క్రైస్తవుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు పొన్నాల నారాయణ మాట్లాడుతూ.. తమ మత విశ్వాసాలకు సంబంధించిన సువార్త పత్రికలను పంపిణీ చేస్తున్న మహిళలపై దుర్భాషలాడుతూ దాడి చేయడం బాధాకరమన్నారు. ఎవరి మత విశ్వాసాలు, అభిప్రాయాలు వారికున్నప్పటికీ ఇతరుల విశ్వాసాలను గౌరవించాలని సూచించారు. మహిళలను బహిరంగ ప్రదేశాల్లో అవమానించడం, భయభ్రాంతులకు గురిచేయడం, భౌతిక దాడులకు పాల్పడటం వంటి చర్యలను సమర్థించలేమన్నారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులను గుర్తించి చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, పోలీసు అధికారులను కోరారు. మహిళల గౌరవం, మత స్వేచ్ఛ, వ్యక్తిగత హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.ఈ ఘటనను పాస్టర్ ప్రిన్స్ సుప్రీమ్, పాస్టర్ తిమోతి, పాస్టర్ నిరీక్షణ్, పాస్టర్ జాన్ పాల్, పాస్టర్ రాజశేఖర్‌తో పాటు మల్లయ్య, మురళి, జయరాజ్ తదితర క్రైస్తవ సంఘాల ప్రతినిధులు ఏకకంఠంతో ఖండించారు.

టపాసులు వద్దు.. మట్టి దీపాలే ముద్దు!

కాలుష్య రహిత దీపావళి జరుపుకోవాలని ప్రజల ప్రతిజ్ఞ
మట్టి ప్రమిదలతో ప్రదర్శన.. అవగాహన ర్యాలీ





మంచిర్యాల, 6, నవంబర్ (ప్రజాజ్యోతి): దీపావళి పండుగను కాలుష్య రహితంగా, ప్రకృతికి హాని కలగకుండా సంప్రదాయ బద్ధంగా జరుపుకోవాలని ప్రకృతి మిత్ర సంస్థ ప్రజలకు పిలుపు నిచ్చింది. టపాసులు వద్దు.. మట్టి దీపాలే ముద్దు అంటూ ప్రజలు ప్రతిజ్ఞ చేశారు. ప్రకృతి తెలంగాణ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్ రోడ్డులోని ప్రకృతి మిత్ర రాష్ట్ర కార్యాలయ ఆవరణలో కాలుష్య రహిత దీపావళి నిర్వహణపై అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మట్టి ప్రమిదలతో వెలిగించిన దీపాలు, వివిధ నినాదాలతో కూడిన ప్లకార్డులను ప్రదర్శిస్తూ అవగాహన కల్పించారు. అనంతరం కాలుష్య రహిత దీపావళి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమానికి ప్రకృతి మిత్ర రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర ప్రభుత్వ పర్యావరణ వాల్టా అథారిటీ పర్యావరణవేత్త గుండేటి యోగేశ్వర్ ముఖ్యంగా హాజరై మాట్లాడుతూ.. దీపావళి అంటే నూనె దీపాల వరుస అని, కాలుష్యాన్ని వెదజల్లే బాంబుల వరుస కాదని అన్నారు. ప్రజలందరూ ప్రకృతికి, మూగజీవాలకు హాని కలిగించని మట్టి దీపాలను వెలిగించి ఆనందంగా పండుగ జరుపుకోవాలని పిలుపునిచ్చారు. బాణసంచా వల్ల వెలువడే కాలుష్యం గర్భిణులు, వృద్ధులు, చిన్నారులతో పాటు మూగజీవాల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. గాలి కాలుష్యం కారణంగా గుండె, నరాలు, వినికిడి, కంటి, చర్మ సంబంధిత సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని వివరించారు. రాజ్యాంగ స్ఫూర్తితో పాటు పర్యావరణ పరిరక్షణ చట్టాలను గౌరవిస్తూ కాలుష్యానికి కారణమయ్యే టపాసులను స్వచ్ఛందంగా నిషేధించాలని కోరారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న వారితో కాలుష్య రహిత దీపావళి ప్రతిజ్ఞ చేయించారు. అగ్నిమా పక, అటవీ శాఖ అధికారులు సత్యనారాయణ, రమేష్ బాబు, సంతోష్ కుమార్ మాట్లాడుతూ.. బాణసంచా వల్ల గాలి, శబ్ద, నీటి కాలుష్యాలు అధికంగా ఏర్పడతాయని, వీలైనంత వరకు టపాసులకు దూరంగా ఉండాలని సూచించారు. సంప్రదాయం పేరుతో బాణసంచా కాల్చాల్సిన పరిస్థితి ఉంటే పర్యావరణానికి తక్కువ హాని కలిగించే గ్రీన్ క్రాకర్స్‌ను సైతం పరిమితంగా మాత్రమే వినియోగించాలని తెలిపారు. ఎక్కడైనా అగ్నిప్రమాదాలు సంభవిస్తే వెంటనే 101 నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సూచించారు. ప్రకృతి పరిరక్షణ కోసం ప్రకృతి మిత్ర సంస్థ నిరంతరం నిర్వహిస్తున్న కార్యక్రమాలను ప్రత్యేకంగా అభినందించారు. మహిళలు రాచకొండ చందన, చిప్ప జ్యోతి, స్వర్ణలత, హేమ మాట్లాడుతూ.. దీపావళిని కాలుష్యానికి తావులే కుండా సంప్రదాయ పద్ధతిలో జరుపుకోవాలని కోరారు. టపాసు లు, బాంబులు, చిచ్చుబుడ్లకు బదులుగా మట్టి దీపాలు వెలిగించి కేదారేశ్వరి అమ్మవారిని పూజిస్తూ పండుగను ఆనందంగా జరుపుకోవాలని ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత వ్యవసాయ అధికారి కస్తూరి నాగేశ్వర్, ప్రకృతి మిత్ర సభ్యులు, కలెక్టరేట్ ఏరియా కాలనీవాసులు, ఓమాక్స్ విల్లా నివాసితులు ఉషారాణి, పుష్ప, మమత, విజయ, అనిత, రజిత తదితరులు పాల్గొన్నారు.

కోతుల కోరల నుంచి ప్రజలకు ఉపశమనం

మంచిర్యాలరూరల్ నవంబర్06(ప్రజాజ్యోతి)మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 15 డివిజన్ లో ప్రజలు కోతుల బెడదను భరించలేక నరకయాతన అనుభవిస్తున్న విషయం 15వ డివిజన్ కార్పొరేటర్ చింతపండు శ్రీనివాస్ కు చేరడంతో ఆయన మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధరణి మధుకర్ సహకారంతో 15వ డివిజన్లోని కోతుల బెడద నివారణకు చర్యలు చేపట్టారు. 15వ డివిజన్లోని ఇళ్లలో చొరబడి హంగామా చేస్తున్న కోతులను పట్టించి డివిజన్ ప్రజలను ఊపిరి పీల్చుకునేలా చేసారు.ఈ సందర్భంగా 15 డివిజన్ కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించడంలో తాను ఎల్లప్పుడూ ముందు ఉంటానని పేర్కొన్నారు.

అడ ప్రాజెక్టుపై పాలకులు, అధికారుల నిర్లక్ష్యం!

మరమ్మతులు చేపట్టకపోవడం దురదృష్టకరం
టీఆర్ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి సిద్ధం శెట్టి సాజన్



ఆసిఫాబాద్ నవంబర్ 6 6 ప్రజా జ్యోతి వందల కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించిన కుమురంభీం (అడ) ప్రాజెక్టు పాలకులు, అధికారుల నిర్లక్ష్యంతో మరమ్మతులకు నోచుకోవడం లేదని టీఆర్ఎస్ (తెలంగాణ రక్షణ సేన) రాష్ట్ర అధికార ప్రతినిధి సిద్ధం శెట్టి సాజన్ ఆరోపించారు. పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవిత ఆదేశాల మేరకు శుక్రవారం హైదరాబాద్ నుంచి వచ్చిన ఆయన జిల్లా నాయకులతో కలిసి ప్రాజెక్టును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సుమారు రూ.870 కోట్ల వ్యయంతో 45 వేల ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో నిర్మించిన ప్రాజెక్టు 2022లో వచ్చిన భారీ వరదలకు దెబ్బతిన్నదన్నారు. అప్పటి నుంచి ఇప్పటివరకు పూర్తిస్థాయి మరమ్మతులు చేపట్టలేదని విమర్శించారు. ప్రజల దృష్టి మళ్లించేందుకు దెబ్బతిన్న ప్రాంతాల్లో తాత్కాలికంగా తారు పూత వేసినట్లు ఆరోపించారు. ప్రాజెక్టు కాలువలకు పిల్ల కాలువలు కూడా నిర్మించలేదన్నారు.ఎల్‌నినో ప్రభావంతో భవిష్యత్తులో రైతులు, ప్రజలు తీవ్ర నీటి ఎద్దడిని ఎదుర్కొనే ప్రమాదం ఉందని, అయినా పాలకులు, అధికారులు పట్టించుకోకపోవడం విచారకరమన్నారు. వెంటనే స్పందించి ప్రాజెక్టుకు పూర్తిస్థాయి మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్టు దుస్థితిని పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవిత దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు కిర్మిళ్ల వినోద్ చారి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ అశోక్ మహాల్కర్, ఆదివాసీ సంఘం జిల్లా అధ్యక్షుడు కొట్నాక కిషన్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు దుర్గం శ్యాంరావు, జాయింట్ సెక్రటరీ పెందూర్ ధర్ము, మంచిర్యాల జిల్లా యువజన నాయకులు హరీష్, స్వరాజ్, ఆసిఫాబాద్ జిల్లా నాయకులు తిరుపతి, షేక్ అదిల్, పెంటన్న, ఉప్పరి నగేష్ తదితరులు పాల్గొన్నారు.

మంచిర్యాల జిల్లాలో వ్యాధుల నియంత్రణకు పటిష్ట చర్యలు

వైద్య సేవలపై కేంద్ర ప్రభుత్వ పరిశీలకుడు డాక్టర్ శ్యామ్ జాన్ సమీక్ష..
ప్రభుత్వ ఆసుపత్రి సేవలపై సంతృప్తి

మంచిర్యాల, 6, నవంబర్ (ప్రజాజ్యోతి): మంచిర్యాల జిల్లాలో అంటువ్యాధులు, వ్యాక్సిన్ ద్వారా నివారించగల వ్యాధులు, కీటక జనిత వ్యాధులు, అసంక్రమిత వ్యాధుల నియంత్రణకు వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో పటిష్ట చర్యలు చేపడుతున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ తెలిపారు. శుక్రవారం జాతీయ వ్యాధి నియంత్రణ కేంద్రం (ఎన్‌సీడీసీ) కేంద్ర ప్రభుత్వ పరిశీలకుడు డాక్టర్ శ్యామ్ జాన్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయాన్ని సందర్శించి, జిల్లాలో వ్యాధుల నియంత్రణకు చేపడుతున్న చర్యలు, ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్‌తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో వ్యాధుల గుర్తింపు, వాటి వ్యాప్తి పర్యవేక్షణ, నివారణ చర్యలు, వ్యాక్సినేషన్ కార్యక్రమాల అమలు తదితర అంశాలపై అధికారులు వివరించారు. ముఖ్యంగా వ్యాక్సిన్ ద్వారా నివారించగల సుమారు 12 రకాల ప్రాణాంతక వ్యాధులు చిన్నారులకు సోకకుండా 100 శాతం వ్యాక్సినేషన్ లక్ష్యంతో చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. పోలియో, మీజిల్స్, రుబెల్లా, డిఫ్తీరియా తదితర వ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక నిఘా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. జిల్లాలో అంటువ్యాధులు ప్రబలకుండా నిరంతర పర్యవేక్షణ చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు. ప్రతి రెండు నెలలకు ఒకసారి ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల పిల్లల వైద్య నిపుణులతో సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆసుపత్రుల్లో జ్వరంతో వచ్చే రోగుల వివరాలు సేకరించి, అవసరమైన నమూనాలను పరీక్షలకు పంపిస్తున్నట్లు తెలిపారు. రోజువారీగా నమూనాలు సేకరించి మైక్రోబయాలజిస్టుల ద్వారా, తెలంగాణ డయాగ్నస్టిక్స్ సహకారంతో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. అవసరమైన రక్త నమూనాలను హైదరాబాద్‌కు పంపించి పరీక్షలు చేయిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా వ్యాధుల వ్యాప్తిని ముందుగానే గుర్తించేందుకు యాక్టివ్ సర్వైలెన్స్, ఆసుపత్రుల్లో పాసివ్ సర్వైలెన్స్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఏదైనా ప్రాంతంలో వ్యాధుల ఉద్ధృతి లేదా అత్యవసర పరిస్థితులు తలెత్తితే జిల్లా వైద్య బృందాలు తక్షణమే స్పందించి నియంత్రణ చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. క్షయ వ్యాధి నియంత్రణలో భాగంగా వ్యాధిగ్రస్తులను ముందుగానే గుర్తించి నమోదు చేయడం, వారికి క్రమం తప్పకుండా మందులు అందించడం, వ్యాధిపై అవగాహన కల్పించడం, పౌష్టికాహార సహాయం అందించడం వంటి కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. జీవనశైలి మార్పుల కారణంగా వచ్చే అసంక్రమిత వ్యాధులైన బీపీ, మధుమేహం, క్యాన్సర్లను ముందుగానే గుర్తించేందుకు వైద్య బృందాలు ఇంటింటికీ వెళ్లి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. 30 సంవత్సరాలు పైబడిన వారందరికీ అవసరమైన పరీక్షలు చేసి, వ్యాధి నిర్ధారణ అయిన వారికి మందులు అందజేస్తున్నట్లు వివరించారు. మలేరియా, డెంగ్యూ, చికెన్‌గున్యా వంటి కీటక జనిత వ్యాధులు ప్రబలకుండా గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీల సహకారంతో పారిశుధ్య చర్యలు, వ్యాధి పర్యవేక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. యాక్టివ్ సర్వైలెన్స్‌ను మరింత విస్తృతం చేస్తున్నట్లు తెలిపారు .జంతువుల ద్వారా వ్యాపించే వ్యాధుల విషయంలోనూ ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పాముకాటు, కుక్కకాటు బాధితులకు రేబిస్ తదితర ప్రమాదకర వ్యాధులు రాకుండా అన్ని వైద్య కేంద్రాల్లో అవసరమైన వ్యాక్సిన్లను అందుబాటులో ఉంచినట్లు వివరించారు. ప్రతి కేసు వివరాలను నమోదు చేస్తూ, బాధితులకు తక్షణ వైద్య సేవలు, అవసరమైన క్రిటికల్ కేర్ చికిత్సలు అందిస్తున్నట్లు తెలిపారు.





ప్రభుత్వ ఆసుపత్రిలో వార్డుల పరిశీలన

అనంతరం కేంద్ర ప్రభుత్వ పరిశీలకుడు డాక్టర్ శ్యామ్ జాన్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి, ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుధాకర్ నాయక్, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సంచాలకులు, ఆర్ఎంఓ డాక్టర్ శ్రీధర్‌తో కలిసి అన్ని వార్డులను పరిశీలించారు. ముఖ్యంగా మాతా శిశు సంరక్షణ కేంద్రంలో వైద్య సేవలు, రోగులకు అందుతున్న చికిత్సలు, సిబ్బంది పనితీరు, రోగుల వివరాల నమోదు, వ్యాధుల గుర్తింపు, వ్యాక్సిన్ల లభ్యత తదితర అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ జిల్లాలో అమలవుతున్న వ్యాధి నియంత్రణ కార్యక్రమాలు, ప్రభుత్వ ఆసుపత్రులు, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు, ప్రత్యేక వైద్య నిపుణుల సమన్వయంతో ప్రజలకు అందిస్తున్న వైద్య సేవల గురించి వివరించారు. రోగుల వివరాలను క్రమబద్ధంగా నమోదు చేయడం ద్వారా వ్యాధులను ముందుగానే గుర్తించి తక్షణ చర్యలు చేపట్టేందుకు అవకాశం ఉంటుందని కేంద్ర పరిశీలకుడు అభిప్రాయపడ్డారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలు, ముఖ్యంగా రోజువారీగా కుక్కకాటు, పాముకాటు బాధితుల వివరాలను నమోదు చేయడం, అవసరమైన వ్యాక్సిన్లను అందుబాటులో ఉంచడం, అత్యవసర పరిస్థితుల్లో క్రిటికల్ కేర్ చికిత్సలు అందించడం వంటి అంశాలపై డాక్టర్ శ్యామ్ జాన్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అనిల్, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్కా వెంకటేశ్వర్, అల్లాడి శ్రీనివాస్, రషీద్, సీహెచ్‌వోలు పుట్ట సత్తయ్య, నాందేవ్, కాకిరాల వెంకటేశ్వర్లు, ఎపిడెమియాలజిస్ట్ సుమన్, పీహెచ్ఎన్ పద్మతో పాటు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, నర్సింగ్ అధికారులు, ఫార్మసీ అధికారులు, వ్యాక్సిన్ అధికారులు, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నాయీబ్రాహ్మణ సంఘం నూతన కమిటీకి అభినందనలు

ప్రమాణ స్వీకార మహోత్సవం
పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు
తూముల నరేష్

మంచిర్యాల, 6, నవంబర్ (ప్రజాజ్యోతి): మంచిర్యాల పట్టణ నాయీబ్రాహ్మణ సేవా సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమానికి మంచిర్యాల కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కార్పొరేటర్ తూముల నరేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆదేశాల మేరకు ఆయన ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు తూముల నరేష్ హృదయపూర్వక శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు. నూతన బాధ్యతలు స్వీకరించిన ప్రతి ఒక్కరూ సంఘ అభివృద్ధికి, నాయీబ్రాహ్మణ సోదరుల సంక్షేమానికి ఐకమత్యంతో కృషి చేయాలని ఆకాంక్షించారు. సంఘాన్ని మరింత బలోపేతం చేస్తూ సభ్యుల సమస్యల పరిష్కారానికి సమష్టిగా ముందుకు సాగాలని సూచించారు. అనంతరం జిల్లా కమిటీ సభ్యులు తూముల నరేష్‌తో పాటు నూతన కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయీబ్రాహ్మణ సంఘం పెద్దలు, జిల్లా, పట్టణ కమిటీ సభ్యులు, సంఘ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



డిసెంబర్ 15 నుంచి ఆశా వర్కర్ల రాష్ట్రవ్యాప్త సమ్మె







సమస్యలు పరిష్కరించాలని డిమాండ్..

జిల్లా కలెక్టర్, వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు సమ్మె నోటీసులు

మంచిర్యాల, 6, నవంబర్ (ప్రజాజ్యోతి): ఆశా వర్కర్ల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 15 నుంచి రాష్ట్రవ్యాప్తంగా సమ్మె నిర్వహించనున్నట్లు ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ--బీఆర్‌టీయూ) నాయకులు ప్రకటించారు. ఈ మేరకు శుక్రవారం మంచిర్యాల జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు సమ్మె నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ మాట్లాడుతూ.. ప్రజారోగ్య పరిరక్షణలో ఆశా వర్కర్లు అత్యంత కీలకపాత్ర పోషిస్తున్నారని, గర్భిణులను ఆసుపత్రుల్లో ప్రసవించేలా చర్యలు తీసుకుంటూ తల్లి, బిడ్డల ప్రాణాలను కాపాడటంతోపాటు సీజనల్ వ్యాధులు, అంటువ్యాధులు, దీర్ఘకాలిక వ్యాధుల నియంత్రణలో నిరంతరం సేవలందిస్తున్నారని తెలిపారు. కరోనా మహమ్మారి సమయంలోనూ ఆశా వర్కర్లు విశేష సేవలందించి వైరస్ కట్టడిలో కీలకపాత్ర పోషించారని, ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) సైతం ఆశాలను గ్లోబల్ లీడర్స్‌గా ప్రకటించిందని గుర్తుచేశారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు సబ్ సెంటర్ విధులు నిర్వహించడంతోపాటు ఏఎన్‌సీ, పీఎన్‌సీ, టార్గెట్లు, ఎన్‌సీడీ ఆన్‌లైన్ సర్వేలు, స్పుటమ్ డబ్బాల తరలింపు, పరీక్షల విధులు, డ్రైడే, ఫ్రైడే, లెప్రసీ, పల్స్ పోలియో తదితర అనేక కార్యక్రమాలను ఉదయం నుంచి రాత్రి వరకు నిర్వహిస్తున్నారని వివరించారు. ఇంతటి భారమైన విధులు నిర్వహిస్తున్నప్పటికీ రాష్ట్రంలో ఆశా వర్కర్లకు ఇప్పటికీ ఫిక్స్‌డ్ వేతనం లేదని, కేవలం రూ.9,900 మాత్రమే పారితోషికంగా చెల్లిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఐదేళ్లుగా పారితోషికాలు పెంచకపోగా, నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటడంతో కుటుంబ పోషణ భారమై ఆశా వర్కర్లు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అనంతరం సీఐటీయూ--బీఆర్‌టీయూ నాయకులు సమ్మక్క, వాణి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఆశా వర్కర్లకు వేతనాలు పెంచుతామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ నాయకులు ఆశా వర్కర్ల పోరాటాల్లో ప్రత్యక్షంగా పాల్గొని, తాము అధికారంలోకి వస్తే వారి డిమాండ్లన్నింటినీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని, అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకు సమస్యలను పరిష్కరించలేదని విమర్శించారు. ఇచ్చిన హామీలను అమలు చేయాలని, ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో పారిశ్రామిక వివాదాల చట్టం--1947లోని సెక్షన్ 22, సబ్ సెక్షన్ (1) ప్రకారం డిసెంబర్ 15 నుంచి సమ్మె చేపట్టనున్నట్లు నోటీసులు అందజేసినట్లు తెలిపారు. ఆశా వర్కర్లకు నెలకు రూ.18,000 ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించి పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలతోపాటు ఉద్యోగ భద్రత కల్పించాలని, రూ.50 లక్షల బీమా సౌకర్యం, అంత్యక్రియల ఖర్చుల కింద రూ.50,000 వెంటనే మంజూరు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కింద రూ.5 లక్షలు చెల్లించడంతోపాటు పారితోషికంలో సగం మొత్తాన్ని పెన్షన్‌గా నిర్ణయించాలని డిమాండ్ చేశారు. ప్రతి ఆదివారం, పండుగలకు సెలవులు కల్పించడంతోపాటు సంవత్సరానికి 20 రోజుల క్యాజువల్ సెలవులు, ఆరు నెలల వేతనంతో కూడిన మెడికల్ సెలవులు, ప్రసూతి సెలవులు మంజూరు చేయాలని కోరారు. ఏఎన్ఎం, జీఎన్ఎం శిక్షణ పూర్తి చేసిన ఆశా వర్కర్లకు ప్రమోషన్ సౌకర్యం కల్పించాలని, రెండో పీఆర్సీలో కనీస వేతనం రూ.30,000గా నిర్ణయించి ప్రభుత్వ ఉద్యోగులకు ప్రకటించిన రెండు డీఏలను ఆశా వర్కర్లకు కూడా వర్తింపజేయాలని పేర్కొన్నారు. అదేవిధంగా ఆశా వర్కర్లకు ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నింటినీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు సరోజ (సీఐటీయూ), సుజాత (బీఆర్‌టీయూ) జిల్లా సహాయ కార్యదర్శి, శోభ (సీఐటీయూ) జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, పద్మ (జిల్లా ఉపాధ్యక్షురాలు), సత్యవతి, పద్మ, వెంకటలక్ష్మి, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

నవంబర్ నెల పెన్షన్ వెంటనే విడుదల చేయాలి

ఆలస్యమైన పెన్షన్‌కు వడ్డీ చెల్లించాలి.. ప్రతి నెల ఒకటో తేదీనే ఖాతాల్లో జమ చేయాలి

సింగరేణి ఆల్ రిటైర్డ్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు

మంచిర్యాల, 6, నవంబర్ (ప్రజాజ్యోతి): సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు నవంబర్ నెల పెన్షన్‌ను వెంటనే విడుదల చేయాలని, పెన్షన్ ఆలస్యమైనందుకు వడ్డీతో సహా చెల్లించాలని సింగరేణి ఆల్ రిటైర్డ్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు డిమాండ్ చేశారు . ఈ మేరకు శుక్రవారం గోదావరిఖని సి.ఎం.పి.ఎఫ్. కార్యాలయ కమీషనర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ, సింగరేణి సంస్థలో సుమారు 30 నుంచి 35 సంవత్సరాల పాటు అంకితభావంతో విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు ప్రస్తుతం అందుతున్న పెన్షన్ ఏమాత్రం సరిపోవడం లేదన్నారు. ఉద్యోగులుగా పనిచేసిన కాలంలో ప్రతి నెల జీతాల నుంచి పెన్షన్ నిధుల కోసం డబ్బులు మినహాయించినప్పటికీ, పదవీ విరమణ అనంతరం అందుతున్న పెన్షన్‌కు ప్రభుత్వ రంగ సంస్థల్లో మాదిరిగా పెరిగిన కరువు భత్యం (డీఏ) కలపడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత వయస్సులో అనారోగ్య సమస్యలు, వైద్య ఖర్చులు, కుటుంబ అవసరాలను తీర్చుకోవడానికి ఈ పెన్షన్ సరిపోవడం లేదన్నారు. ప్రతి నెల ఒకటో తేదీన పెన్షన్ అందాల్సి ఉండగా, నవంబర్ 2026 నెలకు సంబంధించిన పెన్షన్ నవంబర్ 6వ తేదీ వరకు కూడా ఖాతాల్లో జమ కాకపోవడంపై వారు ఆందోళన వ్యక్తం చేశారు. పెన్షన్ ఎందుకు ఆలస్యమైందో కనీసం సందేశం ద్వారా కూడా సమాచారం అందించక పోవడం బాధాకరమన్నారు. వృద్ధాప్యంలో ఆధారంగా ఉన్న పెన్షన్‌ను సకాలంలో అందించకపోవడం వల్ల విశ్రాంత ఉద్యోగులు, వారి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. విశ్రాంత ఉద్యోగులకు రావాల్సిన నవంబర్ నెల పెన్షన్‌ను తక్షణమే విడుదల చేయాలని, ఆలస్యమైన కాలానికి వడ్డీతో కలిపి చెల్లించాలని, పెన్షన్ ఆలస్యానికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మూల పెన్షన్ కనీసం రూ.20 వేల కంటే తగ్గకుండా నిర్ణయించాలని, ప్రతి సంవత్స రం ప్రస్తుత పెన్షన్‌పై ఐదు శాతం పెంపు కల్పించాలని, ప్రతినెల ఒకటో తేదీనే పెన్షన్ మొత్తాన్ని సంబంధిత బ్యాంకు ఖాతాల్లో జమ చేసేలా శాశ్వత చర్యలు తీసుకోవాలని కోరారు. ఇకపై పెన్షన్ చెల్లింపుల్లో జాప్యం జరగకుండా పకడ్బందీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరిం చకపోతే



విశ్రాంత ఉద్యోగులందరినీ సమీకరించి కార్యాలయాల ముట్టడి సహా వివిధ రూపాల్లో ప్రజాస్వామ్యబద్ధంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు ఎన్.వి.వి ప్రసాద రావు, అధ్యక్షులు గౌతమ్ శంకరయ్య, ప్రధాన కార్యదర్శి పట్నం సత్యనారాయణ, కోశాధికారి రాజ సమ్మయ్య , మల్లయ్య, జవహర్, మొండయ్య ఎం.డి. రఫీ, రామిరెడ్డి ,పి. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కోటపల్లి అభివృద్ధికి రూ.1.60 కోట్లతో పలు పనులకు శంకుస్థాపన

విద్య, వైద్యం, సంక్షేమం, గ్రామీణ మౌలిక వసతులే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రాధాన్యత

కోటపల్లిలో విద్యార్థులకు బ్రేక్‌ఫాస్ట్ పథకం అమలు చేస్తాం.. నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందిస్తాం

మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి







మంచిర్యాల, 6, నవంబర్ (ప్రజాజ్యోతి): మంచిర్యాల జిల్లా కోటపల్లి మండల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యతనిస్తోందని రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. శుక్రవారం కోటపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించిన ఆయన రూ.1.60 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి, నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసి పనులను ప్రారంభించారు. కోటపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఎస్సీ హాస్టల్ నూతన భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో విద్యార్థినుల సౌకర్యార్థం అదనపు తరగతి గదుల నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లలో విద్యార్థులకు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు .కోటపల్లి మండలంలో కూడా విద్యార్థులకు బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని అమలు చేస్తామని, విద్యార్థులకు పౌష్టికాహారం అందిస్తేనే వారు ఆరోగ్యంగా ఉంటూ చదువుల్లో మెరుగైన ఫలితాలు సాధించగలుగుతారని అన్నారు. దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలోని 31 జిల్లాల్లో విద్యార్థులకు బ్రేక్‌ఫాస్ట్ అందిస్తున్నామని తెలిపారు. విద్య, వైద్య రంగాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు విద్యార్థుల ఆరోగ్యం, భవిష్యత్తుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. కోటపల్లి మండలంలోని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందిస్తున్నామని, రాష్ట్రంలో ఏ ఒక్క పేద కుటుంబం కూడా సొంత ఇల్లు లేకుండా ఉండకూడదన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ సంకల్పమని మంత్రి స్పష్టం చేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో రెండు లక్షల ఇళ్ల నిర్మాణం చేపట్టామని పేర్కొన్నారు. గత పదేళ్ల పాలనలో కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులు అందించడంతో పాటు మూడు లక్షల పెన్షన్లు మంజూరు చేసి ప్రజలకు సంక్షేమ ఫలాలు అందిస్తున్నామని తెలిపారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, వైద్యం కోసం మంచిర్యాల నుంచి కరీంనగర్, హైదరాబాద్ వంటి నగరాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని అన్నారు. విద్య, వైద్యం విషయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు .చెన్నూరు నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించామని, చెన్నూరు పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రోల్ మోడల్‌గా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని మంత్రి వెల్లడించారు. అభివృద్ధి పనుల కోసం రూ.70 కోట్ల నిధులు మంజూరయ్యాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, తాగునీరు, పారిశుద్ధ్యం తదితర మౌలిక వసతులను మెరుగుపరచడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని, గ్రామాల అభివృద్ధికి అవసరమైన నిధులు సమకూరుస్తున్నామని చెప్పారు. ప్రజలు తమ గ్రామాల్లో ఎదుర్కొంటున్న సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని రూ.80 కోట్లతో పుష్కరాల అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయని మంత్రి తెలిపారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు ప్రాంత అభివృద్ధికి ఈ పనులు దోహదపడతాయన్నారు. మరోవైపు ఎల్‌నినో ప్రభావంతో వాతావరణ పరిస్థితులు ప్రతికూలంగా మారుతున్న నేపథ్యంలో ప్రజలందరూ నీటిని, విద్యుత్‌ను పొదుపుగా వినియోగించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. వ్యవసాయానికి నీరు అందించడం లేదంటూ ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారాలు చేస్తున్నాయని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన ప్రాజెక్టులు కుంగిపోవడం వల్లే ప్రస్తుతం ఇలాంటి పరిస్థితులు ఏర్పడ్డాయని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిర్మిస్తున్న ప్రతి ప్రాజెక్టును నాణ్యతా ప్రమాణాలతో పటిష్టంగా నిర్మిస్తున్నామని అన్నారు. తుమ్మిడిహెట్టి ప్రాజెక్టును గతంలోనే నిర్మించి ఉంటే నేడు ఈ ప్రాంతంలో ఇలాంటి కరువు పరిస్థితులు ఎదురయ్యేవి కావని అభిప్రాయపడ్డారు. కోటపల్లి మండల అభివృద్ధితో పాటు చెన్నూరు నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడం, విద్యార్థులకు మెరుగైన విద్యా వసతులు, పేదలకు సంక్షేమ పథకాలు అందించడం ప్రభుత్వ లక్ష్యమని మంత్రి వివేక్ వెంకటస్వామి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మండల అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఫ్లెక్సీలు చింపిన వారిపై చర్యలు తీసుకోవాలి

కోటపల్లి పోలీస్ స్టేషన్‌లో బీఆర్ఎస్ యువ నాయకుల ఫిర్యాదు

మంచిర్యాల, 6, నవంబర్ (ప్రజాజ్యోతి): మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి కోటపల్లి మండల పర్యటన సందర్భంగా బబ్బరచెలుక, దేవులవాడ గ్రామాల సమీపంలోని జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ ఫ్లెక్సీలను గుర్తుతెలియని వ్యక్తులు చింపివేయడంపై చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ యువ నాయకులు కోటపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కోటపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా విభాగం అధ్యక్షుడు ఆసంపెల్లి సంపత్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో ప్రశాంతంగా ఉన్న చెన్నూరు పట్టణం, పల్లెల్లో అశాంతి నెలకొనే పరిస్థితులు ఏర్పడుతున్నాయని విమర్శించారు. రాజకీయాల్లో భిన్నాభిప్రాయాలు ఉండవచ్చని, అయితే ఇతర పార్టీలకు చెందిన ఫ్లెక్సీలను చింపివేయడం వంటి చర్యలు సరైన సంస్కృతి కాదని అన్నారు. ఇలాంటి ఫ్లెక్సీలు చింపే సంస్కృతిని తమ నాయకులు తమకు నేర్పలేదని మండిపడ్డారు. మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ఈ ఘటనపై వెంటనే ప్రత్యేక చొరవ తీసుకొని, ఫ్లెక్సీలు చింపిన వారిని గుర్తించి, వారు ఎంతటి వారైనా చట్టపర మైన చర్యలు తీసుకునేలా పోలీసు అధికారులను ఆదేశించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువ నాయకులు అసంపల్లి అనిల్, ఆకుదరి చందు, చెగ్గం చిన్నబాపు, పత్తి మహేందర్, చాకినారకు అజయ్ తదితరులు పాల్గొన్నారు.




ప్రభుత్వ సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను పకడ్బంధీగా అమలు చేయాలి

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు

వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,అధికారులు





మంచిర్యాల, 6, నవంబర్ (ప్రజాజ్యోతి): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల లక్ష్యాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంబంధిత జిల్లా అధికారులతో ప్రభుత్వ పథకాల అమలు, అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రధానమంత్రి శ్రీ పథకం క్రింద రాష్ట్ర వ్యాప్తంగా 1 వేయి 734 పనులు చేపట్టగా 1 వేయి 175 పనులు పూర్తి కాగా 475 పనులు పురోగతిలో ఉన్నాయని, సమగ్ర శిక్ష పరిధిలో 4 వేల 266 పనులు చేపట్టగా 3 వేల 78 పనులు పూర్తయ్యాయని, మిగిలిన పనులను వేగవంతం చేయాలని తెలిపారు. మంచిర్యాల జిల్లాలో 25 పాఠశాలలకు 2 కోట్ల 49 లక్షల రూపాయల నిధులు విడుదల కాగా, ఇప్పటి వరకు 79.48 లక్షల రూపాయలు ఖర్చు చేసి 32 శాతం నిధుల వినియోగం జరిగిందని తెలిపారు. ప్రధానమంత్రి శ్రీ పథకం క్రింద జిల్లాలో చేపట్టిన 52 పనులలో 29 పూర్తి కాగా, మిగిలిన 23 పనులు పురోగతిలో ఉన్నాయని , మిగిలిన నిధులను పూర్తి స్థాయిలో వినియోగించి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పాఠశాలలను సందర్శించి త్రాగునీరు, మరుగుదొడ్లు, అదనపు తరగతి గదులు, కంప్యూటర్, సైన్స్ ల్యాబ్‌లు, గ్రంథాలయాలు తదితర సదుపాయాలను పరిశీలించాలని, విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు శాతం పెరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాబోయే వేసవిని దృష్టిలో ఉంచుకొని గ్రామీణ ప్రాంతాలలో త్రాగునీటి కొరత ఏర్పడకుండా ముందస్తు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సూచించారు. మిషన్ భగీరథ ద్వారా శుద్ధి చేసిన నీటిని నిరంతరాయంగా సరఫరా చేయాలని, అవసరమైన ప్రాంతాలలో బోర్ల మరమ్మతులు, ఫ్లషింగ్, లోతు పెంపు పనులు చేపట్టాలని, ప్రత్యామ్నాయ వనరులు లేని ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీటిని అందించాలని ఆదేశించారు. జిల్లా, మండల స్థాయిలో త్రాగునీటి సమన్వయ కమిటీలను ఏర్పాటు చేసి ప్రతి 15 రోజులకు ఒకసారి సమావేశాలు నిర్వహించాలని, ఈ నెల 15 నుంచి డిసెంబర్ 31వ తేదీ వరకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టి హ్యాండ్ పంపులు, బోర్లు, మోటార్లు, ఓపెన్ వెల్స్ తదితర నీటి వనరుల మరమ్మతులు పూర్తి చేయాలని తెలిపారు. ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని సమస్యాత్మక ఆవాసాలను ముందుగానే గుర్తించి తగిన చర్యలు చేపట్టాలని, వి బి జి రామ్ జి పథకం క్రింద చేపట్టే పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, మార్చి నెలాఖరుకు 12 లక్షల పని దినాల లక్ష్యాన్ని పూర్తి చేయాలని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు విస్తృతంగా చేరవేయాలని, సోషల్ మీడియా ద్వారా ప్రభుత్వ పనితీరును ప్రజలకు వివరించాలని తెలిపారు. అర్హులైన పేదలకు సామాజిక భద్రత కల్పించే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన చేయూత పింఛన్ల మంజూరు ప్రక్రియను వేగవంతం చేయాలని, ఒంటరి మహిళలు, వితంతువులు, గీత కార్మికులు, చేనేత కార్మికులు, ఫైలేరియా బాధితులు, దివ్యాంగులకు సంబంధించిన 6 కేటగిరీలలో 5 లక్షల 95 వేల 532 దరఖాస్తులు రాగా 5 లక్షల 57 వేల 289 దరఖాస్తులను పరిశీలించడం జరిగిందని, దరఖాస్తులను 360 డిగ్రీ డేటా ఇంటిగ్రేషన్ ద్వారా పరిశీలించడంతో పాటు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టాలని, అర్హులైన లబ్ధిదారులను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పారదర్శకంగా ఎంపిక చేయాలని, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. దీపావళి పండుగను పురస్కరించుకొని ప్రభుత్వం చేపట్టిన మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి కార్యక్రమంలో భాగంగా పూర్తి అయిన ఇందిరమ్మ ఇండ్లకు నూతన లోగోతో కూడిన స్టిక్కర్లు అతికించాలని, నూతన ఇందిరమ్మ ఇండ్లలో జరిగే వేడుకలను సోషల్ మీడియా ఖాతాలలో విస్తృతంగా ప్రచారం చేయాలని , ఇందిరమ్మ ఇళ్ల పథకం క్రింద అర్హులైన పేదలకు ఇళ్ల మంజూరు ప్రక్రియను వేగవంతం చేయాలని, గుడిసెలలో నివసిస్తున్న నిరుపేదలకు ప్రాధాన్యత కల్పించాలని సూచించారు. 2వ విడతలో భాగంగా మొత్తం 2 లక్షల ఇళ్ల కేటాయింపు లక్ష్యంలో 43 వేల 730 ఇండ్లకు మంజూరు ఇచ్చిన నేపథ్యంలో మిగిలిన అర్హుల గుర్తింపు, మంజూరు ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని , 2 పడక గదుల ఇండ్ల పథకం క్రింద పూర్తయిన, పూర్తికి చేరువలో ఉన్న 41 వేల 840 ఇళ్లను ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం లబ్ధిదారులకు కేటాయించే ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఉచితంగా ఇసుక సరఫరా చేయాలని, సీనరేజ్ ఛార్జీలు వసూలు చేయకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. 'మన ఇసుక వాహనం' యాప్ వినియోగంపై అవగాహన కల్పించాలని, సిమెంట్ బస్తాను 230 రూపాయలకే అందించే సదుపాయాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకునేలా చూడాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ద్వారా దాదాపు 10 మందికి ఉపాధి లభిస్తుందని తెలిపారు. నిర్మాణ సామగ్రి సరఫరాలో ఎలాంటి జాప్యం లేకుండా అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. రాష్ట్రంలో వివిధ అభివృద్ధి ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ పనులను వేగవంతం చేయాలని, నవంబర్ 4, 2026 నాటికి నివేదిక ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలలో 441 ప్రాజెక్టులకు సంబంధించి 4.05 లక్షల ఎకరాల సేకరణకు ప్రతిపాదించగా 3 లక్షల 30 వేల ఎకరాలకు అవార్డు జారీ జరిగిందని తెలిపారు. సాగునీటి ప్రాజెక్టులు, జాతీయ రహదారులు, పారిశ్రామిక పార్కులు, ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న భూసేకరణ, అవార్డుల జారీ, పరిహారం చెల్లింపులు, భూముల స్వాధీనం, భూభారతిలో నమోదు ప్రక్రియలను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ పెండింగ్ పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలన్నారు .ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల సాధనకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి, ప్రజలకు సంక్షేమ పథకాల ప్రయోజనాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక వసతుల కల్పన, త్రాగునీటి సరఫరా, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, చేయూత పింఛన్లు, భూ సేకరణ పనులను అధికారుల సమన్వయంతో పకడ్బంధీగా చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కాలినడకన కాకో ఆలయానికి గిరిజనుల పాదయాత్ర

-గుడిరేవులో ఘనంగా దండారి గుస్సాడి ఉత్సవాలు

దండేపల్లి, నవంబర్6(ప్రజాజ్యోతి)కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా తిర్యాణి మండలం మంగి గ్రామానికి చెందిన ఆదివాసీ గిరిజనులు భక్తిశ్రద్ధలతో పాదయాత్ర చేపట్టారు. దండేపల్లి మండలం గుడిరేవులోని పద్మపురి కాకో ఆలయ ప్రాంగణంలో కొనసాగుతున్న దండారి గుస్సాడి ఉత్సవాల్లో పాల్గొనేందుకు గురువారం రాత్రి కాలినడకన బయలుదేరారు. శుక్రవారం ఉదయం గుడిరేవులోని పద్మపురి కాకో ఆలయానికి చేరుకున్నారు.అనంతరం గోదావరి నది తీరంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పవిత్ర స్నానాలు ఆచరించారు. అక్కడి నుంచి డప్పు దరువులు, గుస్సాడి వేషధారణతో గంగాజలాన్ని తీసుకొని ఆలయానికి చేరుకున్నారు. కాకో అమ్మవారికి గంగాజలంతో జలాభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. గిరిజన సంప్రదాయాల ప్రకారం అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల డప్పు దరువులు, గుస్సాడి నృత్యాలతో ఆలయ పరిసరాలు సందడిగా మారాయి.



నూతనంగా నిర్మిస్తున్న శ్రీరాంపూర్ ఓ సి పి మార్గంలో ఎకో పార్క్

అతి త్వరలో అందుబాటులోకి తేవాలి

శ్రీరాంపూర్ ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్



మంచిర్యాల, 6, నవంబర్ (ప్రజాజ్యోతి): పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నివారణలో భాగంగా సింగరేణి సంస్థ పర్యావరణహిత చర్యలలో భాగంగా అనేక పార్కులు నిర్మిస్తోంది. శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్ఆర్పీ ఓసీపీ ప్రాంగణంలో నూతనంగా ఎకో పార్కు నిర్మాణం చేపట్టింది. ఏకో పార్కు పనుల పురోగతిని ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ స్వయంగా తనిఖీ చేశారు. సంబంధిత అధికారులతో పార్కు నిర్మాణ పనుల తీరుతెన్నులు పరిశీలించారు. ఆకట్టుకునేలా వాటర్ ఫౌంటెన్లు, వాకింగ్ ట్రాక్, లైటింగ్, లేక్ తోపాటు ఇతర నిర్మాణాలపై సూచనలు చేశారు. వీలున్నంత త్వరగా పెండింగ్ పనులు పూర్తిచేసి అతి త్వరలో ఎకో పార్క్ శ్రీరాంపూర్ ప్రజలకు అందుబాటులోకి తేవాలని ఆదేశించారు. ప్రారంభం అనంతరం ఈ పార్కు శ్రీరాంపూర్ ఏరియాకే ఒక ఐకాన్ గా నిలిచేలా ఉండాలని, పిల్లలు, పెద్దలు సేద తీరేలా ఆహ్లాదకర వాతావరణంతో తీర్చిదిద్దాలి అని సూచించారు. గత నెలకు ఇప్పటికీ మంచి పురోగతి ఉంది వీలున్నంత త్వరగా మిగిలిన పనులు పూర్తికావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్పీ ఓసీపీ ప్రాజెక్ట్ ఆఫీసర్ సి ఎచ్. వెంకటేశ్వర్లు, డీజీఎం(ఫారెస్ట్) హరినా రాయణ, సివిల్ (హెచ్ఓడీ) ఎ. రవి కుమార్, ఎస్ ఆర్ పి ఓ సి మేనేజర్ ఐ. శ్రీనివాస్, ప్రాజెక్ట్ ఇంజనీర్ నాగరాజు, సర్వేయర్ సంపత్ రెడ్డి, డీవై ఎస్ఈ గుండెరావు సివిల్, ఫారెస్ట్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

కోసిని,కొత్తపేట, చింతగూడ గ్రామాల్లో సర్సిలక్ సంస్థకు సంబంధించిన భూములు అక్రమణాల పేరుతో

తహసిల్దార్ కార్యాలయం ద్వారా ప్రజలకు నోటీసులు అందజేసి 7 రోజులుగా ఖాళీ చేయాలని ఆదేశాలు ఇవ్వడంఆందోళనకరం

ఎన్నో సంవత్సరాలుగా నివసిస్తున్న కుటుంబాల స్థితిగతులను ప్రభుత్వం మానవత దృకకల్పదంతో పూనం పరిశీలించాలి:

ఒక నోటీసుతో ప్రజల జీవితాలను ఆగం చేసి వారి నివాసాలను ప్రశ్నార్థకం చేయడం సరికాదు:

భారత రాజ్యాంగం కల్పించిన ఆర్టికల్ 14,21హక్కులను దృష్టిలో ఉంచుకొని అధికారులు వ్యవహరించాలి:

బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలి, ప్రజల ఆస్తులను హక్కులను వారి జీవన భద్రతను చట్టబద్ధంగా పరిరక్షించడం తమ బాధ్యత

సామాజిక కార్యకర్త న్యాయవాది జావిద్ అలీ ఖాన్:



నవంబర్6,సిర్పూర్-టి కానిస్టేన్సి కరస్పాండెంట్ ప్రజాజ్యోతి: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) నియోజకవర్గంలోని సిర్పూర్ కాగజ్నగర్ మండలం కోసిని, కొత్తపేట, చింతగూడ గ్రామాల్లో సిర్సిల్క్ సంస్థకు సంబంధించిన భూముల ఆక్రమణల పేరుతో తహసీల్దార్ కార్యాలయం ద్వారా ప్రజలకు 7 రోజుల్లో ఇళ్లు ఖాళీ చేయాలని నోటీసులు జారీ చేయడం తీవ్ర ఆందోళన కలిగిస్తుందని సామాజిక కార్యకర్త, న్యాయవాది జావిద్ అలీ ఖాన్ పేర్కొన్నారు. అనంతరం సోషల్ వర్కర్, లాయర్ జావిద్ అలీ ఖాన్ మాట్లాడుతూ..ఎన్నో సంవత్సరాలుగా ఆయా ప్రాంతాల్లో నివసిస్తూ, తమ కుటుంబాలతో జీవనం సాగిస్తున్న సామాన్య ప్రజల పరిస్థితిని ప్రభుత్వం మానవతా దృక్పథంతో పరిశీలించాలని అన్నారు.ఒక నోటీసుతో ప్రజల జీవితాలను, వారి నివాసాలను ప్రశ్నార్థకం చేయడం సరికాదని అన్నారు.సిర్సిల్క్ సంస్థకు సంబంధించిన న్యాయపరమైన వ్యవహారాలు, హైకోర్టు ఆదేశాలు తమ పరిధిలో కొనసాగవచ్చు.అయితే ఆ భూముల్లో నివసిస్తున్న ప్రతి కుటుంబానికి సంబంధించిన వ్యక్తిగత హక్కులు, భూమి రికార్డులు, స్వాధీన వివరాలు, ఇతర ఆధారాలను పరిశీలించిన తర్వాతే చట్టప్రకారం తదుపరి చర్యలు తీసుకోవాలని అడ్వకేట్ జావిద్ అలీ ఖాన్ అన్నారు. జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి బాధిత కుటుంబాలకు వ్యక్తిగత విచారణకు అవకాశం కల్పించాలి. ప్రజలు తమ ఆధారాలు, అభ్యంతరాలు సమర్పించేందుకు తగిన సమయం ఇవ్వాలని అన్నారు.చట్టపరమైన అభ్యంతరాలను పరిశీలించే వరకు బలవంతపు ఖాళీ చేయింపు, ఇళ్ల కూల్చివేత చర్యలను నిలిపివేయాలని సోషల్ వర్కర్ జావిద్ అలీ ఖాన్ కోరారు.భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, 21 కల్పించిన హక్కులను దృష్టిలో ఉంచుకుని అధికారులు వివాహరించాలని అన్నారు. ప్రభుత్వ బాధ్యత ప్రజల ఆస్తులను,హక్కులను, వారి జీవన భద్రతను చట్టబద్ధంగా పరిరక్షించడం. తమ బాధ్యతాని స్పష్టంగా డిమాండ్ చేశారు.సంస్థల ఆస్తుల పరిరక్షణతో పాటు సామాన్య ప్రజల నివాస హక్కులకు కూడా న్యాయం జరగాలని అన్నారు.ఏ కుటుంబం కూడా సరైన చట్టపరమైన ప్రక్రియ లేకుండా రోడ్డున పడకూడదని తెలిపారు. జిల్లా కలెక్టర్, సబ్ కలెక్టర్,తహసీల్దార్ ఈ సమస్యపై తక్షణమే స్పందించి బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని కోరారు. ప్రజల పక్షాన నిలబడటం తమ బాధ్యత అని అన్నారు. వారికి న్యాయం జరిగే వరకు బాధితులకు అండగా ఉంటామని సోషల్ వర్కర్, న్యాయవాది జావిద్ అలీ ఖాన్ అన్నారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాల విఫలం!

పెండింగ్ బకాయిలు చెల్లించాలి..

కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

సీపీఐ ఎంఎల్ రెడ్ స్టార్ జిల్లా కార్యదర్శి తిరుపతి డిమాండ్



ఆసిఫాబాద్, నవంబర్ 6 ప్రజా జ్యోతి రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యో గులు, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరిం చడంలో గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు విఫలమ య్యాయని సీపీఐ ఎంఎల్ రెడ్ స్టార్ జిల్లా కార్యదర్శి రెడ్ స్టార్ తిరుపతి విమ ర్శించారు. శుక్రవారం ఆసి ఫాబాద్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ఉద్యోగులకు రావాల్సిన పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని, అర్హులైన కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించా లని డిమాండ్ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో డీఏ బకాయిలు, పదవీ విరమణ ప్రయోజనాల చెల్లింపుల్లో జాప్యం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉద్యోగులకు ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోవడం లేదని పేర్కొన్నారు. రెండో పీఆర్సీ అమలులో జాప్యం, పెండింగ్ బిల్లులు, ఆరోగ్య పథకం సమస్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగు లకు తగిన వేతనాలు, ఉద్యోగ భద్రత లేకుండా పోయాయని, పీఎఫ్, ఈఎస్ఐ చెల్లింపుల్లోనూ సమస్యలు ఎదురవుతున్నాయని అన్నారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను ప్రభుత్వమే నేరుగా నియ మించుకోవాలని, ఏజెన్సీ వ్యవస్థను రద్దు చేయాలని కోరారు. ప్రతి నెల మొదటి తేదీన జీతాలు చెల్లించాలని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, ఉద్యోగ సంఘాలతో చర్చించి సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

గుండి శ్రీకృష్ణ ఆలయం ముందు రేకుల షెడ్డు నిర్మించాలి

మాజీ డీసీసీ అధ్యక్షుడు కొక్కిరాల విశ్వప్రసాద్‌కు వినతిపత్రం



ఆసిఫాబాద్ సవంబర్ 6 ప్రజా జ్యోతి కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా గుండి గ్రామంలోని శ్రీకృష్ణ దేవాలయం ముందు రేకుల షెడ్డు నిర్మించాలని కోరుతూ గుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు శు క్రవారం మాజీ డీసీసీ అధ్యక్షుడు కొక్కిరాల విశ్వప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, మాజీ ఎంపీపీ బాలేశ్ గౌడ్‌లను కూడా కలిసి షెడ్డు నిర్మాణానికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గుండి మాజీ సర్పంచ్ సెండే దత్తు, మాజీ మండల అధ్యక్షుడు చరణ్, మాజీ ఎంపీటీసీ మేకర్తి శ్రీను, మాజీ సర్పంచ్ ఆనంద్, దీపక్, గ్రామ పటేల్ రాజు పటేల్, మాజీ ఏఎంసీ ప్రతినిధి దానిపెల్లి శ్యాంరావు, బట్టు పెల్లి ప్రవీణ్ చారి, రమేష్ చారి, వార్డు సభ్యులు, మాజీ ఉపసర్పంచ్ శేషాద్రి, ఆలయ అర్చకులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

టైగర్ జోన్ ఎత్తివేసి,ఏకో సెన్సిటివ్ జోన్ తగ్గించాలని వినతిపత్రం అందజేత

తాత్కాలికంగా దీక్ష విరమించిన భూమాచారి





జన్నారం,నవంబర్6(ప్రజాజ్యోతి) కవ్వాల్ టైగర్ జోన్ రద్దు చేసి ఏకో సెన్సిటివ్ జోన్ ఎత్తివేయాలని కోరుతూ శుక్రవారం సామాజిక కార్యకర్త శ్రీరాముల భూమాచారి మరియు మండల వాసులు కొందరు కలిసి ఢిల్లీ నుండి వచ్చిన ఎన్ టి సి ఏ, ఎన్ బి డబ్ల్యూ ఎల్ బృందానికి వినతిపత్రం అందజేశారు.అటవీశాఖ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2012 లో కవ్వాల్ టైగర్ రిజర్వ్ ఏర్పాటైనప్పటి నుండి పులి రక్షణ పేరుతో విధించిన ఆంక్షల వల్ల మండల వాసులం ఇబ్బందులు పడుతున్నామని, మండల అభివృద్ధి కుంటుపడిందని ఆవేదన వ్యక్తంచేశారు. అంతేకాకుండా ఎకో సెన్సిటివ్ జోన్ పేరుతో వాగులు, గోదావరి ల నుండి ఇసుక తీసుకురానివ్వకుండా అటవీ శాఖ అధికారులు అడ్డుపడుతుండడం వలన గ్రామాల్లో సిసి రోడ్లు, ఇందిరమ్మ ఇల్లు, సొంత భవన నిర్మాణాలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు.కవ్వాల్ టైగర్ జోన్ 100% పులుల సంరక్షణ కోసం నివాసానికి అనుగుణంగా కాదని కావున టైగర్ జోన్ రద్దుచేసి, ఏకో సెన్సిటివ్ జోన్ ఎత్తివేసి మా ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని అలాగే హిటికోస్, డబ్ల్యు డబ్ల్యుఎఫ్, స్నేక్, ఓరుగల్లు సొసైటీ వంటి సంస్థలను తొలగించాలని కోరారు. అనంతరం కవ్వాల్ టైగర్ జోన్ రద్దు చేసి, ఏకో సెన్సిటివ్ జోన్ ఎత్తివేయాలని కోరుతూ జన్నారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద 76 రోజులుగా శ్రీరాముల భూమాచారి రిలే నిరాహార దీక్షను స్థానికులు తాత్కాలికంగా విరమింపజేయాలని కోరడంతో ఆయన తాత్కాలికంగా విరమించుకున్నారు.రిలే నిరాహార దీక్ష విరమింప చేసిన వారిలో వర్తక సంఘం అధ్యక్షుడు వొజ్జల వామన్, మాజీ అధ్యక్షుడు మల్యాల బాపు,అజ్మీరా బద్రి నాయక్,పొనకల్ ఉప సర్పంచ్ బద్రి నాయక్,బెడద గోపాల్, కొమురవేల్లి సందీప్,పవన్ యాదవ్,పబ్బ సంతోష్,పిట్టల రాజారావు,కస్తూరి ప్రభాకర్, తదితరులు ఉన్నారు.

బీసీల న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలి

లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతాం

జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు



మంచిర్యాల, 6, నవంబర్ (ప్రజాజ్యోతి): మంచిర్యాల, నవంబర్ 6 (ప్రజా జ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం బీసీల న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు శుక్రవారం డిమాండ్ చేశారు. నామినేటెడ్ పదవుల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ చట్టం చేయాలని, బీసీ ఫెడరేషన్లకు పాలక మండళ్లను ఏర్పాటు చేసి నిధులు విడుదల చేయాలని, రాష్ట్రంలో ఎంబీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయడంతో పాటు సంచార కులాల అభ్యున్నతికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. అవుట్‌సోర్సింగ్ ఉద్యోగాల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జీవో విడుదల చేయాలని, స్థానిక సంస్థల రిజర్వేషన్లను ఏబీసీడీ గ్రూపులుగా వర్గీకరించాలని, బీసీల సామాజిక రక్షణ, భద్రత కోసం ప్రత్యేక బీసీ చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు, పారిశ్రామిక రంగాల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు అమలు చేయడంతో పాటు బీసీల సమగ్ర అభివృద్ధి కోసం లక్ష కోట్ల రూపాయలతో బీసీ సబ్‌ప్లాన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అనేక సంవత్సరాలుగా బీసీల న్యాయమైన హక్కులు, డిమాండ్ల సాధన కోసం వివిధ రూపాల్లో ఉద్యమాలు చేస్తున్నప్పటికీ ఏ ప్రభుత్వం కూడా తమ డిమాండ్లను పరిష్కరించిన పాపాన పోలేదని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల న్యాయమైన డిమాండ్లపై స్పందించి వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి పెద్దల చంద్రకాంత్, రాష్ట్ర కార్యదర్శి వేముల అశోక్, గగ్గూరి రాజన్న తదితరులు పాల్గొన్నారు.

జోనల్ క్రికెట్ పోటీలకు ఎంఎంసీసీ క్రికెట్ అకాడమీ క్రీడాకారుల ఎంపిక



మంచిర్యాల, 6, నవంబర్ (ప్రజాజ్యోతి): మంచిర్యాల జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) అండర్-14 క్రికెట్ పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచిన బెల్లంపల్లి ఎంఎంసీసీ క్రికెట్ అకాడమీ క్రీడాకారులు జోనల్ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు అకాడమీ నిర్వాహకులు అల్లం వెంకటేశ్వర్లు, కోచ్ గౌతమ్ తెలిపారు. మంచిర్యాల జిల్లా పరిషత్ సెకండరీ స్కూల్ మైదానంలో నిర్వహించిన జిల్లా స్థాయి ఎంపిక పోటీల్లో ఎంఎంసీసీ క్రికెట్ అకాడమీకి చెందిన రెడ్డి రిత్విక్, సానా మోక్షిత్ జిల్లపల్లి విజయ్, ఎం.డి. మెహరాన్ ప్రతిభ కనబరిచి ఆదిలాబాద్‌లో జరగనున్న జోనల్ స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైనట్లు వెల్లడించారు. జోనల్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులను అకాడమీ నిర్వాహకులు, కోచ్‌లు, పలువురు క్రీడాభిమానులు అభినందించి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

అవినీతి నిర్మూలనతోనే సంస్థల అభివృద్ధి సాధ్యం

పారదర్శక సేవలతో సింగరేణికి మంచి పేరు ప్రఖ్యాతులు

శ్రీరాంపూర్ ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్

శ్రీరాంపూర్ ఏరియాలోని సీసీసీ సింగరేణి గెస్ట్ హౌస్‌లో విజిలెన్స్ అవగాహన కార్యక్రమం



మంచిర్యాల, 6, నవంబర్ (ప్రజాజ్యోతి): సింగరేణి సంస్థలో అవినీతి, లంచగొండితనాన్ని నిర్మూలించి పారదర్శక పాలన, సేవలను అందించడం ద్వారా సంస్థ మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ అన్నారు. సింగరేణి వ్యాప్తంగా నిర్వహిస్తున్న విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు 2026లో భాగంగా శుక్రవారం శ్రీరాంపూర్ ఏరియాలోని సీసీసీ సింగరేణి గెస్ట్ హౌస్‌లో శ్రీరాంపూర్, బెల్లంపల్లి, మందమర్రి ఏరియాల ఎగ్జిక్యూటివ్‌లకు ప్రత్యేక అవగాహన కార్యక్రమంను నిర్వహించారు. చీఫ్ విజిలెన్స్ అధికారి సూచనల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో సాఫ్ట్ స్కిల్ ట్రైనర్, ఎన్ఎల్పీ ప్రాక్టీషనర్ కిషోర్ ముఖ్య వక్తగా పాల్గొని అవినీతి నిర్మూలన, ప్రభుత్వ రంగ సంస్థల్లో పారదర్శక సేవల ఆవశ్యకతపై గెస్ట్ లెక్చర్ ఇచ్చారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రభుత్వ రంగ సంస్థల్లో చోటుచేసుకునే అవినీతి కార్యకలాపాలు, వాటి నిర్మూలనకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. అవినీతి, లంచగొండితనం వ్యవస్థలను ఏ విధంగా భ్రష్టు పట్టిస్తున్నాయో, సంస్థల అభివృద్ధికి ఎలా ఆటంకంగా మారుతున్నాయో తెలిపారు. పారదర్శకతతో కూడిన సేవలు అందించడం వల్ల సంస్థలు అభివృద్ధి చెందడమే కాకుండా ప్రజల్లో విశ్వసనీయత, మంచి పేరు ప్రఖ్యాతులు పొందుతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీరాంపూర్ ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్ మాట్లాడుతూ, సింగరేణి సంస్థలో అవినీతి నిర్మూలనకు విజిలెన్స్ అవగాహన వారోత్సవాల ద్వారా ఉద్యోగుల్లో చైతన్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. సంస్థలో ప్రత్యేకంగా విజిలెన్స్ విభాగాన్ని ఏర్పాటు చేసి, ఎవరైనా అవినీతి కార్యకలాపాలపై స్వేచ్ఛగా ఫిర్యాదు చేసే అవకాశం కల్పిస్తున్నట్లు చెప్పారు. ప్రతి ఒక్కరికీ పారదర్శకంగా, సమానంగా సేవలు అందేలా సంస్థ కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రీజియన్‌కు చెందిన హెచ్ఓడీలు, ఉన్నతాధికారులు, శ్రీరాంపూర్, బెల్లంపల్లి, మందమర్రి ఏరియాల ఎగ్జిక్యూటివ్‌లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

సింగరేణిలో 1,135 మంది కార్మికులకు జనరల్ అసిస్టెంట్లుగా క్రమబద్ధీకరణ

భట్టి విక్రమార్క ఇచ్చిన హామీ అమలు..
ఉత్తర్వులు జారీ చేసిన యాజమాన్యం

మంచిర్యాల, 6, నవంబర్ (ప్రజాజ్యోతి): సింగరేణి సంస్థలో బదిలీ వర్కర్లు, జనరల్ అసిస్టెంట్ ట్రైనీలుగా పనిచేస్తున్న 1,135 మంది కార్మికులను జనరల్ అసిస్టెంట్లుగా క్రమబద్ధీకరిస్తూ సంస్థ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క ఇటీవల కోల్‌బెల్ట్ ప్రజాప్రతినిధుల సమావేశంలో ఇచ్చిన హామీ మేరకు ఈ నిర్ణయం తీసుకుంది. రెండు నుంచి మూడు సంవత్సరాలకు పైగా క్రమబద్ధీకరణ కోసం ఎదురుచూస్తున్న కార్మికులకు ఈ నిర్ణయం గొప్ప ఊరటనిచ్చింది. ఈ ఏడాది సెప్టెంబర్ 1వ తేదీ నుంచి క్రమబద్ధీకరణ అమలు కానుంది. 2025 డిసెంబర్ 31వ తేదీకి ముందు ఉద్యోగంలో చేరి బదిలీ వర్కర్లు లేదా జనరల్ అసిస్టెంట్ ట్రైనీలుగా పనిచేస్తున్న వారికి ఈ అవకాశం వర్తించనుంది. 2025 డిసెంబర్ 31వ తేదీ నాటికి లేదా అంతకుముందు ఏ క్యాలెండర్ సంవత్సరంలోనైనా భూగర్భ విభాగంలో పనిచేసిన వారు 190 పని దినాలు, ఓపెన్‌కాస్ట్ గనులు లేదా ఇతర బయటి విభాగాల్లో పనిచేసిన వారు 240 పని దినాలు పూర్తి చేసి ఉండాలి. ఈ నిబంధనలు పూర్తి చేసిన వారిని మాత్రమే అర్హులుగా గుర్తించనున్నారు. సంస్థ ఛైర్మన్, ఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి ఆదేశాల మేరకు జనరల్ మేనేజర్ (పర్సనల్) పారిశ్రామిక సంబంధాలు, పర్సనల్ మేనేజ్‌మెంట్ విభాగం సర్క్యులర్ విడుదల చేసింది. ఆయా ఏరియాల్లో పనిచేస్తున్న అర్హుల జాబితాలను ఈ నెల 23వ తేదీలోగా సమర్పించాలని ఏరియా జనరల్ మేనేజర్లను యాజమాన్యం కోరింది. అర్హులుగా గుర్తించిన ఉద్యోగులకు 2026 సెప్టెంబర్ 1వ తేదీ నుంచి క్రమబద్ధీకరణ వర్తించనుంది. గతంలో బదిలీ వర్కర్ లేదా బదిలీ ఫిల్లర్ నుంచి జనరల్ మజ్దూర్లుగా క్రమబద్ధీకరణ పొందేందుకు కార్మికులు చాలాకాలం వేచి చూడాల్సి వచ్చేది. అయితే ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఈ ప్రక్రియను ఎప్పటికప్పుడు నిర్వహిస్తూ వస్తుండటంతో కార్మిక వర్గాల్లో హర్షం వ్యక్తమవుతోంది. ఎలాంటి గైర్హాజరు లేకుండా క్రమశిక్షణతో విధులు నిర్వహించే బదిలీ వర్కర్లు, జనరల్ అసిస్టెంట్ ట్రైనీలకు జనరల్ అసిస్టెంట్లుగా క్రమబద్ధీకరణ పొందే అవకాశం ఉంటుందని యాజమాన్యం స్పష్టం చేసింది. ప్రతిరోజూ విధులకు హాజరవుతూ ఉత్పత్తి, ఉత్పాదకత పెంపునకు సహకరిస్తే సంస్థ అందించే సంక్షేమ ఫలాలను మరింతగా పొందవచ్చని పేర్కొంది. ఇప్పటికే జనరల్ అసిస్టెంట్లుగా క్రమబద్ధీకరణ పొందిన పలువురు ఉద్యోగులు ఆ తర్వాత జరిగిన అంతర్గత పదోన్నతులు, నియామకాల ప్రక్రియలో తమ విద్యార్హతలకు అనుగుణంగా ఉన్నత ఉద్యోగ అవకాశాలను పొందారని గుర్తు చేసింది. విధులకు గైర్హాజరు కాకుండా బాధ్యతాయుతంగా పనిచేస్తే క్రమబద్ధీకరణతో పాటు భవిష్యత్తులో పదోన్నతులు పొందే అవకాశాలు ఉంటాయని, విధులకు గైర్హాజరైతే ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదం కూడా ఉంటుందని సంస్థ ఛైర్మన్, ఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి పేర్కొన్నారు. సింగరేణి కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ సంస్థ ఉత్పత్తి, ఉత్పాదకత పెంపులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఇదిలా ఉండగా, క్రమబద్ధీకరణ పొందనున్న 1,135 మంది కార్మికులకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా ప్రభుత్వం సింగరేణి ఉద్యోగులకు ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తూ వస్తోందని పేర్కొంటూ, సింగరేణి అభివృద్ధి, విస్తరణకు ఉద్యోగులు క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ సహకరించాలని ఆయన కోరారు.

కోటపల్లిలో రూ.1.60 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

విద్య, వైద్య రంగాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం
మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి

చెన్నూరు నియోజకవర్గం, నవంబర్ 6 (ప్రజా జ్యోతి): కోటపల్లి మండలంలో రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా కోటపల్లి మండల కేంద్రంలో రూ.1.60 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. కోటపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఎస్సీ హాస్టల్ నూతన భవన నిర్మాణ పనులను ప్రారంభించారు. అనంతరం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థినుల సౌకర్యార్థం అదనపు తరగతి గదుల నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లలో విద్యార్థులకు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం అందిస్తేనే వారు ఆరోగ్యంగా ఉంటూ చదువులో రాణిస్తారని పేర్కొన్నారు. రాష్ట్రంలోని 31 జిల్లాల్లో విద్యార్థులకు బ్రేక్‌ఫాస్ట్ అందిస్తున్నామని, త్వరలో కోటపల్లి మండలంలోనూ ఈ పథకాన్ని అమలు చేస్తామని వెల్లడించారు.

అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు

కోటపల్లి మండలంలోని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు ఉండాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. గత పదేళ్లలో కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయలేదని, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త రేషన్ కార్డులతో పాటు మూడు లక్షల పెన్షన్లు అందించినట్లు వివరించారు.

విద్య, వైద్య రంగాలకు ప్రత్యేక ప్రాధాన్యం







విద్య, వైద్య రంగాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి తెలిపారు. వైద్యం కోసం మంచిర్యాల, కరీంనగర్, హైదరాబాద్ నగరాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు.

చెన్నూరును రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దుతాం

చెన్నూరు పట్టణాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా నిలిపేలా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. అభివృద్ధి పనుల కోసం రూ.70 కోట్లు మంజూరయ్యాయని, గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. కాళేశ్వరం పుష్కరాల అభివృద్ధి పనులు రూ.80 కోట్లతో ప్రారంభమయ్యాయని వెల్లడించారు. ప్రజలు తమ ప్రాంతాల్లో ఎదుర్కొంటున్న సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.

నీరు, విద్యుత్‌ను పొదుపుగా వినియోగించాలి

ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో ప్రజలందరూ నీరు, విద్యుత్‌ను పొదుపుగా వినియోగించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. పంటలకు సాగునీరు అందించడం లేదంటూ ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన కొన్ని ప్రాజెక్టులు దెబ్బతినడం వల్ల ప్రస్తుత పరిస్థితులు ఏర్పడ్డాయని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిర్మించే ప్రతి ప్రాజెక్టును నాణ్యతా ప్రమాణాలతో పటిష్టంగా నిర్మిస్తున్నామని తెలిపారు. తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు నిర్మించి ఉంటే ప్రస్తుతం ఈ స్థాయిలో కరువు పరిస్థితులు ఎదురయ్యేవి కావని మంత్రి అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మండల అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జీవిత ఎదుగుదలకు విద్యనే శక్తి వంతమైన సాధనం





మంచిర్యాల ప్రతినిధి నవంబర్ 6 ప్రజా జ్యోతి ప్రతి మనిషి జీవిత ఎదుగుదలకు విద్యనే శక్తి వంతమైన సాధ నమని క్రమశిక్షణ, అంకితాభావంతో ముందుకు సాగుతే సాధ్యం కానిది ఏది లేదని వివేకవర్ధిని కళాశాల కరస్పాండెంట్ ఉదారి చంద్ర మోహన్ గౌడ్ పేర్కొన్నారు. మండలం లోని అందుగులపేట శ్రీ కన్వెన్షన్ హాల్ లో శుక్రవారం మంచిర్యాల వివేకవర్ధిని డిగ్రీ, పిజీ కళాశాల ప్రేషర్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాకతీయ విశ్వవిద్యాలయం 2021--23 విద్యా సంవత్సరానికి గాను గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థిని నుజాత్ అంజుమ్ ని కళాశాల యాజమాన్యం, అధ్యాపక బృందం ఘనంగా సన్మానించారు. అనంతరం కళాశాల కరస్పాండెంట్ చంద్ర మోహన్ గౌడ్, ప్రిన్సిపాల్ శ్రీనివాస్ లు మాట్లాడుతూ విజయం అనేది ఒక్కరోజులో వచ్చేది కాదని, దాని వెనుక ఎంతో శ్రమ, అంకితభావం ఉంటాయని నుజాత్ అంజుమ్ సాధించిన గోల్డ్ మెడల్ ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తుందని అభినందించారు.ఎవిద్యార్థులు కేవలం డిగ్రీలు సాధించడమే కాకుండా జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించే విధంగా తమను తాము తీర్చిదిద్దుకోవాలని అన్నారు. అపజయాలకు భయపడకుండా వాటిని విజయానికి మెట్లుగా భావించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు చేసిన నృత్యాలు అందరిని అలరించాయిఈ కార్యక్రమంలో అధ్యాపకులు షరీనా,బి. రమేష్,,శ్రీలేఖ, వైష్ణవి, పవిత్ర, శ్రీనివాస్, తిరుపతి, సతీష్, సమీర్,రమేష్, మమత,మౌనిక విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా వ్యాప్తంగా దళారుల దోపిడీ!

ధరల్లోనే కాదు.. తూకాల్లోనూ మోసం

రైతులను కాపాడేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలి: సీపీఎం నేత దుర్గం దినకర్



ఆసిఫాబాద్ సవంబర్ 6 ప్రజా జ్యోతి జిల్లా వ్యాప్తంగా రైతులను దళారులు మోసం చేస్తున్నారని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు దుర్గం దినకర్ ఆరోపించారు. అమాయక రైతుల అవసరాలను ఆసరాగా చేసుకొని పంటలకు గిట్టుబాటు ధర కల్పించకుండా తక్కువ ధరలకు కొనుగోలు చేస్తున్నారని పేర్కొన్నారు. ధరల విషయంలోనే కాకుండా తూకాల్లోనూ మోసాలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ముఖ్యంగా గిరిజన రైతుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని కొందరు దళారులు వారిని నిలువునా మోసం చేస్తున్నారని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా తూనికలు, కొలతల శాఖ అధికారులు పర్యవేక్షణ చేపట్టకపోవడంతో తూకాల్లో అక్రమాలు జరుగుతున్నాయని విమర్శించారు. రైతులు తమ పంటలను విక్రయించే సమయంలో సరైన ధరతో పాటు ఖచ్చితమైన తూకం లభించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. దళారుల మోసాల నుంచి రైతులను కాపాడేందుకు జిల్లా యంత్రాంగం వెంటనే స్పందించి తనిఖీలు నిర్వహించాలని దుర్గం దినకర్ డిమాండ్ చేశారు.

దేశీ భాషల ఉచిత శిక్షణకు మైనారిటీ అభ్యర్థుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

జపనీస్, జర్మన్, ఫ్రెంచ్, కొరియన్ భాషల్లో 45 రోజుల ఫౌండేషన్ కోర్సులు

మంచిర్యాల జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి నీటి రాజేశ్వరి

మంచిర్యాల, 6, నవంబర్ (ప్రజాజ్యోతి): తెలంగాణ మైనారిటీస్ స్టడీ సర్కిల్ అండ్ కెరీర్ కౌన్సెలింగ్ సెంటర్ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని అర్హులైన మైనారిటీ అభ్యర్థులకు జపనీస్, జర్మన్, ఫ్రెంచ్, కొరియన్ భాషల్లో ఉచిత ఫౌండేషన్ కోర్సులు నిర్వహించేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మంచిర్యాల జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి నీటి రాజేశ్వరి తెలిపారు. ఉన్నత విద్య, విదేశాల్లో ఉద్యోగ అవకాశాలు, ఇతర కెరీర్ అవకాశాలను అందిపుచ్చుకోవాలనుకునే విద్యార్థులు, నిరుద్యోగ యువతకు ఈ కోర్సులు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ముస్లింలు, క్రైస్తవులు, సిక్కులు, జైనులు, పార్సీలు, బౌద్ధ మతాలకు చెందిన అభ్యర్థులు ఈ కోర్సులకు అర్హులని, ఎస్ఎస్సీ, ఇంటర్మీడియట్ లేదా డిగ్రీ పూర్తి చేసిన వారు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అందుబాటులో ఉన్న నాలుగు భాషల్లో ఒక్కో కోర్సు వ్యవధి 45 రోజులుగా ఉంటుందని వెల్లడించారు. దరఖాస్తుల స్వీకరణ అక్టోబర్ 31న ప్రారంభమైందని, నవంబర్ 10 చివరి తేదీ అని, తరగతులు నవంబర్ 10 తర్వాత ప్రారంభమవుతాయని వివరించారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు తమ విద్యార్హతలకు సంబంధించిన ఒరిజినల్ సర్టిఫికెట్లు, డిజిటల్ స్కానింగ్, ధ్రువీకరణ కోసం ఒరిజినల్ ఆధార్ కార్డు, ఇటీవల తీసిన రెండు పాస్‌పోర్టు సైజు ఫొటోలతో పాటు సంప్రదించాల్సిన చిరునామా వివరాలను సమర్పించాల్సి ఉంటుందని సూచించారు. దరఖాస్తుల కోసం తెలంగాణ మైనారిటీస్ స్టడీ సర్కిల్ అండ్ కెరీర్ కౌన్సెలింగ్ సెంటర్, ప్రియదర్శిని డిగ్రీ కళాశాల ప్రాంగణం, ఇందిరా ఎంఏఎం క్యాంపస్, ఇంటర్మీడియట్ బోర్డు ఎదురుగా, శ్రీ బాలాజీ స్నాక్స్ సమీపంలో, గోపన్‌పల్లి, నాంపల్లి, హైదరాబాద్ చిరునామాలో సంప్రదించాలని కోరారు. మరిన్ని వివరాలకు 9059050062 నంబర్‌ను సంప్రదించవచ్చని తెలిపారు. కావున మంచిర్యాల జిల్లాలోని అర్హులైన మైనారిటీ విద్యార్థులు, నిరుద్యోగ యువత ఈ ఉచిత విదేశీ భాషా శిక్షణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నవంబర్ 10వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి నీటి రాజేశ్వరి కోరారు.

కవ్వాల్ టైగర్ రిజర్వ్‌ను సందర్శించిన ఎన్ టి సి ఏ కేంద్ర బృందం

జన్నారం,నవంబర్6(ప్రజాజ్యోతి) కవ్వాల్ పులుల అభయారణ్యాన్ని సందర్శించిన జాతీయ పులుల సంరక్షణ ప్రాధికార సంస్థ (ఎన్.టి.సి.ఏ) మూల్యాంకన బృందం పర్యటన శుక్రవారం రోజైన ముగిసింది. దేశ వ్యాప్తంగా నిర్వహించే టైగర్ రిజర్వ్ ల నిర్వహణ సామర్థ్య మూల్యాంకనం లో భాగంగా నలుగురు సభ్యుల నిపుణుల కేంద్ర బృందం ఈ నెల 4వ తేదీ నుండి 6వ తేదీ వరకు కవ్వాల్ టైగర్ రిజర్వ్ ను సందర్శించారు. ఈ పర్యటనలో భాగంగా టైగర్ రిజర్వ్ లో అమలు చేస్తున్న అటవీ నిర్వహణ, వన్యప్రాణుల సంరక్షణ, ఆవాసాల అభివృద్ధి, అటవీ రక్షణ చర్యలను బృందం పరిశీలించింది.ఈ మూల్యాంకన బృందానికి విశ్రాంత ఐ.ఎఫ్.ఎస్. అధికారి ఆర్.పి. సింగ్ నాయకత్వం వహించగా, సభ్యులుగా విశ్రాంత ఐ.ఎఫ్.ఎస్. అధికారి ధనంజయ్ మోహన్, వరల్డ్ వైడ్ ఫండ్ ఫర్ నేచర్ సీనియర్ డైరెక్టర్ డా. దీపాంకర్ ఘోష్ మరియు డా. భారత వన్యప్రాణి సంస్థ శాస్త్రవేత్త డా. అమర్‌జీత్ కౌర్ పాల్గొన్నారు.పర్యటనలో భాగంగా బృందం కవ్వాల్ టైగర్ రిజర్వ్ ఫీల్డ్ డైరెక్టర్ ప్రాజెక్ట్ టైగర్ ఎస్. శాంతారాం, మంచిర్యాల, ఆసిఫాబాద్, నిర్మల్ జిల్లాల అటవీ అధికారులు రాహుల్ జాదవ్, బాలామణి, సుశాంత్ బోట్టే, జన్నారం, మంచిర్యాల, ఖానాపూర్, ఉట్నూర్, ఆసిఫాబాద్, మంచిర్యాల, చెన్నూర్ అటవీ డివిజన్ల అధికారులు ఎం. రామ్ మోహన్, ఎ. అప్పయ్య, కె. అనిత, అరవింద్, సర్వేశ్వర్, రామ్మూర్తి, విజయ్ కుమార్ లతో సమావేశమై కవ్వాల్ టైగర్ రిజర్వ్ లో చేపడుతున్న వివిధ అటవీ నిర్వహణ మరియు వన్యప్రాణుల సంరక్షణ కార్యక్రమాల గురించి తెలుసుకొని సమీక్షించారు.తదనంతరం టైగర్ రిజర్వ్ లోని వివిధ అటవీ ప్రాంతాలను సందర్శించి క్షేత్ర స్థాయిలో విషయాలను స్వయంగా తెలుసుకున్నారు.జన్నారంలోని కవ్వాల్ టైగర్ రిజర్వ్ కు చెందిన డాగ్ స్క్వాడ్ ను సందర్శించి, విధుల నిర్వహణను పరిశీలించి, పనితీరును ప్రశంసించారు. ఇందన్ పల్లి రేంజ్ లోని గనిశెట్టి కుంట, మైసమ్మ కుంటలను, వ్యూ టవర్స్ ను, బేస్ క్యాంప్ ను సందర్శించారు.సోలార్ బోర్ వెల్ లను పరిశీలించారు. కలమడుగు బీట్ పరిధిలో గల మురిమడుగు వద్ద అటవీ భూమిని తిరిగి స్వాధీనం చేసుకున్న ప్రాంతాన్ని, జన్నారం రేంజ్ లోని జన్నారం బీట్



పరిధిలో గల గడ్డంగూడ వద్ద తిరిగి స్వాధీనం చేసుకున్న అటవీ భూమిలో చేపట్టిన ప్లాంటేషన్ మరియు ఆవాస పునరుద్ధరణ పనులను బృందం పరిశీలించారు.గోండు గూడ, పైడిపల్లి బీట్లలోని పర్యావరణ టూరిజంలో భాగంగా నిర్వహించే సఫారీ ప్రాంతాన్ని సందర్శించారు. మల్యాల గ్రామం ఎన్ క్లోజర్ ను సందర్శించి, సహజ అటవీ ప్రాంతాన్ని పరిశీలించారు. మల్యాల వాచ్ టవర్ ను సందర్శించి అటవీ రక్షణ మరియు వన్యప్రాణుల నిర్వహణ చర్యల గురించి తెలుసుకున్నారు. ఉడుంపూర్ రేంజ్ పరిధిలోని సహజ అటవీ ప్రాంతంతో పాటు మైసంపేట గ్రామ ప్రాంతాన్ని బృందం సందర్శించి, అక్కడ పునరుద్ధరించబడిన అటవీ, వన్యప్రాణి ఆవాసాన్ని మరియు సంరక్షణ చర్యలను పరిశీలించారు.పర్యటన ముగింపు సందర్భంగా ఫీల్డ్ డైరెక్టర్, ప్రాజెక్ట్ టైగర్ మరియు ఇతర అటవీ శాఖ అధికారులతో మరోసారి సమావేశమై కవ్వాల్ టైగర్ రిజర్వ్ లో అమలు చేస్తున్న అటవీ, వన్యప్రాణుల సంరక్షణ, సవాళ్ళు, పులుల ఆవాసాల అభివృద్ధి మరియు నిర్వహణ, టైగర్ రిజర్వ్ పటిష్టతకు తీసుకోవలసిన చర్యలపై చర్చించారు. కవ్వాల్ టైగర్ రిజర్వ్ లో క్షేత్రస్థాయిలో అమలు చేస్తున్న అటవీ, వన్యప్రాణి సంరక్షణ కార్యక్రమాలు, అటవీ భూముల పునరుద్ధరణ మరియు నిర్వహణ చర్యలను కేంద్ర మూల్యాంకన బృందం ప్రత్యక్షంగా పరిశీలించారు. కేంద్ర బృందం పర్యటన కార్యక్రమంలో రేంజ్ అధికారులు ఖాదర్ వలీ, వికాస్ మరియు అధికారులు మమత, శంకర్, హన్మంత్ రావు, అతావుల్లా, రవి నాయక్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఫ్లెక్సీలు చించిన వారిపై చర్యలేవి?

టీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టులపై ఆ పార్టీ నేతల ఆగ్రహం



చెన్నూరు నియోజకవర్గం, నవంబర్ 6 (ప్రజాజ్యోతి):కోటపల్లి మండలంలో మంత్రి పర్యటన నేపథ్యంలో టీఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేయడంపై ఆ పార్టీ నేతలు అభ్యంతరం వ్యక్తం చేశారు. బాల్క సుమన్ జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన పార్టీ ఫ్లెక్సీలను చించిన వారిపై చర్యలు తీసుకోకుండా, తమ పార్టీ నాయకులను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు.మందమర్రిలో ఇటీవల జరిగిన పర్యటన సందర్భంగా మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ.. రాజకీయ పార్టీలకు చెందిన ఫ్లెక్సీలను ఎవరైనా చించినా కఠిన చర్యలు తీసుకుంటామని ప్రకటించారని టీఆర్ఎస్ నాయకులు గుర్తుచేశారు. మరి కోటపల్లి మండలంలో తమ పార్టీ ఫ్లెక్సీలను ధ్వంసం చేసిన ఘటనపై మంత్రి ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూస్తామని తెలిపారు.వారం రోజుల్లోగా బాధ్యులపై చర్యలు తీసుకోకపోతే ఈ అంశంపై భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తామని హెచ్చరించారు. ఒకవైపు ఫ్లెక్సీలు చించిన వారిని వదిలేసి, మరోవైపు తమ పార్టీ నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం ఏమిటని వారు ప్రశ్నించారు.

జి.ఓ. 76 దరఖాస్తుల విచారణ వేగవంతం చేయాలి

పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు



మంచిర్యాల, 6, నవంబర్ (ప్రజాజ్యోతి): జి.ఓ. నెం.76 క్రింద వచ్చిన దరఖాస్తుల విచారణ ప్రక్రియను వేగవంతం చేసి, పెండింగ్ దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని అదనపు కలెక్టర్ ఛాంబర్ లో శుక్రవారం బెల్లంపల్లి, మందమర్రి, నస్పూర్ మండలాల తహసిల్దార్లు, డి-సెక్షన్ సూపరింటెండెంట్, డి ఎ ఓ మంచిర్యాల, సింగరేణి సంస్థ శ్రీరాంపూర్, మందమర్రి ఏరియాల జనరల్ మేనేజర్లు, ఎస్టేట్ అధికారులతో సమీక్ష సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జి.ఓ. నెం. 76 క్రింద వచ్చిన దరఖాస్తుల విచారణ పురోగతిని సమీక్షించారు. దరఖాస్తుల వారీగా క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి, అవసరమైన వివరాలు, రికార్డులను పరిశీలించి, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తూ, తమ పరిధిలోని పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తకు అండగా నిలిచిన బీజేపీ నాయకుడు దుర్గం అశోక్



చెన్నూరు నియోజకవర్గం, నవంబర్ 6 (ప్రజాజ్యోతి): ఆపదలో ఉన్న పార్టీ కార్యకర్తకు అండగా నిలిచి మానవత్వాన్ని చాటుకున్నారు చెన్నూరు బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి దుర్గం అశోక్. చెన్నూరు పట్టణానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు రమేష్ అనుకోకుండా తన ఇంట్లో కిందపడటంతో తలకు తీవ్ర గాయమైంది. దీంతో కుటుంబ సభ్యులు ఆయనను మంచిర్యాల లోని తిరుపతి ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.ఈ విషయం తెలుసుకున్న చెన్నూరు బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి దుర్గం అశోక్ ఆసుపత్రికి వెళ్లి రమేష్‌ను పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి వైద్యుడు తిరుపతిని కోరారు. అనంతరం రమేష్ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. రమేష్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ పండ్లు అందజేశారు. అత్యవ సర పరిస్థితుల్లో తనకు సమాచారం అందించాలని, ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. ఈ పరామర్శ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు కాసెట్టి నాగేశ్వరరావు కోటపల్లి బీజేపీ మాజీ మండల అధ్యక్షుడు మంత్రి రామయ్య, మధురాజు తదితరులు పాల్గొన్నారు.

ఐ.ఎఫ్.ఎం.ఐ.ఎస్., డిజిటల్ గవర్నెన్స్‌పై అవగాహన కలిగి ఉండాలి

కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాసరావు దేశ్‌పాండే



మంచిర్యాల, 6, నవంబర్ (ప్రజాజ్యోతి): ఐ.ఎఫ్.ఎం.ఐ.ఎస్. పోర్టల్, డిజిటల్ గవర్నెన్స్‌పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాసరావు దేశ్‌పాండే తెలిపారు జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో హెచ్ ఓ ఓ లు, డి డి ఓ లు, మండల స్థాయి అధికారులకు శుక్రవారం ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టరేట్ పరిపాలన అధికారి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం డిజిటల్ గవర్నెన్స్‌కు ప్రాధాన్యతనిస్తూ ఐ.ఎఫ్.ఎం.ఐ.ఎస్. విధానాన్ని పూర్తిస్థాయిలో అమలు చేస్తుందని తెలిపారు. ఆగస్టు 15వ తేదీ నుంచి ఐ.ఎఫ్.ఎం.ఐ.ఎస్. పోర్టల్ ద్వారా అన్ని బిల్లుల సమర్పణ డిజిటల్ విధానంలో కొనసాగుతుందని, 2027 జనవరి 1వ తేదీ నుంచి మాన్యువల్ విధానానికి పూర్తిగా స్వస్తి పలికి, ప్రభుత్వ కార్యకలాపాలను డిజిటల్ విధానంలోనే నిర్వహించవలసి ఉంటుందని తెలిపారు. డిసెంబర్ 31వ తేదీలోగా ఉద్యోగుల సర్వీస్ రిజిస్టర్లలో చేయవలసిన అన్ని వివరాల నమోదు, అప్‌డేషన్లను పూర్తి చేయాలని సూచించారు. జనవరి 1వ తేదీ నుంచి ఎంప్లాయీ సర్వీస్ రిజిస్టర్ పూర్తిస్థాయిలో అమలులోకి వస్తుందని తెలిపారు. శిక్షణలో భాగంగా ఈ.ఎస్.ఆర్. లో ఉద్యోగుల వివరాల నమోదు, నియామకాలు, పోస్టింగులు, సెలవుల దరఖాస్తు, సెలవుల రద్దు తదితర అంశాలను తెలుసుకోవాలని, వివరాల నమోదు, ఆమోదం సమయంలో అధికారులు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలను పరామర్శించిన మంత్రి వివేక్ వెంకటస్వామి



చెన్నూరు నియోజకవర్గం, నవంబర్ 6 (ప్రజాజ్యోతి):కోటపల్లి మండలంలోని కొండంపేట, బబ్బర్‌చెలుక గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబాలను రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి డాక్టర్ జి. వివేక్ వెంకటస్వామి పరామర్శించారు. కొండంపేట గ్రామంలో ఇటీవల మృతి చెందిన పోటు రఘువరెడ్డి కుటుంబ సభ్యులను, బబ్బర్‌చెలుక గ్రామంలో మృతి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యుడు అసంపల్లి సమ్మయ్య కుటుంబ సభ్యులను మంత్రి స్వయంగా కలిసి ఓదార్చారు.

ఉత్తమ కార్పొరేటర్‌గా మంచిర్యాల జిల్లాకు చెందిన ఏల్పుల రవీందర్‌కు జాతీయ స్థాయి అవార్డు

న్యూఢిల్లీ అవార్డు ప్రదానోత్సవానికి ఎంపిక పత్రాలు అందజేత



మంచిర్యాల, 6,నవంబర్ (ప్రజా జ్యోతి): మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 7వ డివిజన్ కార్పొరేటర్ ఏల్పుల రవీందర్‌కు ఉత్తమ కార్పొరేటర్‌గా జాతీయ స్థాయి అవార్డు లభించింది. మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ తరఫున 7వ డివిజన్ కార్పొరేటర్‌గా గెలుపొందిన రవీందర్, డివిజన్ ప్రజలకు అందించిన విశేష సేవలను గుర్తించిన బహుజన సాహితి అకాడమీ నేషనల్ కమిటీ ఆయనను ఉత్తమ కార్పొరేటర్‌గా ఎంపిక చేసింది. ఈ మేరకు హైదరాబాద్‌లోని నాచారం బహుజన సాహితి అకాడమీ జాతీయ కార్యాలయంలో ఎంపిక పత్రాలను అందజేశారు. ఈ అవార్డును ఈ నెల 15వ తేదీన న్యూఢిల్లీలోని కరోల్‌బాగ్‌లో నిర్వహించనున్న ప్రత్యేక కార్యక్రమంలో ప్రదానం చేయనున్నారు.

ప్రజల నమ్మకమే నా గెలుపునకు పునాది...

ఈ సందర్భంగా కార్పొరేటర్ ఏల్పుల రవీందర్ శుక్రవారం మాట్లాడుతూ, తనపై నమ్మకంతో అత్యధిక మెజారిటీతో గెలిపించిన 7వ డివిజన్ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ధనిక, పేద అనే తేడా లేకుండా, కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ సమానంగా సేవలందించడమే తన లక్ష్యమన్నారు. తనకు ప్రజాసేవ చేసే అవకాశం కల్పించిన డివిజన్ ప్రజలకు, తన విజయానికి సహకరించిన స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, మిత్రులకు, కుటుంబ సభ్యులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి జాతీయ స్థాయిలో ఉత్తమ కార్పొరేటర్ అవార్డుకు ఎంపిక చేసిన బహుజన సాహితి అకాడమీ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణన్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ అవార్డు తనపై మరింత బాధ్యతను పెంచిందని, భవిష్యత్తులోనూ ప్రజల ఆశయాలకు అనుగుణంగా మరింత అంకితభావంతో సేవలందిస్తానన్నారు. నవంబర్ 15న ఢిల్లీలో జరిగే అవార్డు ప్రదానోత్సవానికి హాజరై పురస్కారాన్ని స్వీకరించనున్నట్లు తెలిపారు. తన గెలుపులో కీలక పాత్ర పోషించిన 7వ డివిజన్ ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు, మిత్రులకు, కుటుంబ సభ్యులకు మరోసారి కృతజ్ఞతలు తెలిపారు.

అమెరికన్ సంస్థలతో కీలక ఖనిజ రంగంలో భాగస్వామ్యానికి సింగరేణి సిద్ధం

సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి

పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్లు, డేటా సెంటర్లు, జియో సైన్స్ ల్యాబ్‌పై అమెరికన్ ప్రతినిధి బృందంతో చర్చలు

మంచిర్యాల, 6, నవంబర్ (ప్రజాజ్యోతి): కీలక ఖనిజ రంగంలో సాంకేతిక పరిజ్ఞానం, పరిశోధన, పెట్టుబడులు, వ్యాపార భాగస్వామ్యానికి అమెరికన్ సంస్థలతో కలిసి పనిచేసేందుకు సింగరేణి సిద్ధంగా ఉందని సంస్థ సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి తెలిపారు. హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో శుక్రవారం అమెరికన్ కాన్సులేట్‌కు చెందిన ఉన్నతస్థాయి ప్రతినిధి బృందంతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కీలక ఖనిజాల అన్వేషణ, సాంకేతిక సహకారం, ఉమ్మడి పెట్టుబడులు, భవిష్యత్తు వ్యాపార అవకాశాలపై ఇరుపక్షాల మధ్య సుదీర్ఘంగా చర్చ జరిగింది. మైనింగ్ రంగంలో అపార అనుభవం కలిగిన సింగరేణి సంస్థ ప్రస్తుతం కీలక ఖనిజాల రంగంలోకి విస్తరిస్తోందని సీఎండీ వివరించారు. ఇప్పటికే పలు దేశాలతో ఉమ్మడి భాగస్వామ్యం, సాంకేతిక సహకారంపై చర్చలు జరుపుతున్నామని తెలిపారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల ప్రోత్సాహంతో కీలక ఖనిజ రంగంలో ముందుకు సాగుతున్నామని, ఈ రంగంలో విదేశీ పెట్టుబడులు, సాంకేతిక, పరిశోధనా సంస్థల భాగస్వామ్యాన్ని సింగరేణి ఆహ్వానిస్తోందని పేర్కొన్నారు. దీనిపై స్పందించిన అమెరికన్ ప్రతినిధులు తమ దేశంలోని పలు సంస్థలతో కలిసి పనిచేసేందుకు అవకాశాలున్నాయని తెలిపారు.

జియో సైన్స్ ల్యాబ్‌పై ప్రత్యేక ఆసక్తి ...

కొత్తగూడెంలో సింగరేణి ఇటీవల ఏర్పాటు చేసిన జియో సైన్స్ ల్యాబొరేటరీలోని పరిశోధనా సదుపాయాలను సీఎండీ అమెరికన్ బృందానికి వివరించారు. ఓపెన్‌కాస్ట్ గనుల ఓవర్‌బర్డెన్‌లో నిక్షిప్తమై ఉన్న రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ వంటి కీలక ఖనిజాల గుర్తింపు, వినియోగ అవకాశాలపై చర్చించారు. వచ్చే ఏడాది ఏప్రిల్‌లో అమెరికాలో నిర్వహించనున్న కీలక ఖనిజాల సదస్సులో పాల్గొనాలని అమెరికన్ కాన్సులేట్ ప్రతినిధులు సింగరేణిని ఆహ్వానించారు.





డేటా సెంటర్ల ఏర్పాటుకు అవకాశాలు ...

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగం వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో డేటా సెంటర్ల ఏర్పాటుకు అనువైన ప్రాంతాలను అన్వేషిస్తున్నామని అమెరికన్ ప్రతినిధులు సీఎండీకి తెలిపారు. తెలంగాణలోని సింగరేణి ప్రాంతాల్లో కూడా డేటా సెంటర్ల ఏర్పాటుకు ఆసక్తి చూపుతున్నామని వెల్లడించారు. ఇప్పటికే రాష్ట్రంలో పలు అమెరికన్ కంపెనీలు డేటా సెంటర్లను ఏర్పాటు చేశాయని, మరికొన్ని సంస్థలు కూడా ముందుకు వస్తున్నాయని వివరించారు.

పంప్డ్ స్టోరేజ్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు ...

మూతపడిన ఓపెన్‌కాస్ట్ గనులను సద్వినియోగం చేసుకునేందుకు సింగరేణి పలు ప్రాంతాల్లో పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించిందని సీఎండీ వివరించారు. డేటా సెంటర్లకు విద్యుత్ అవసరం అధికంగా ఉండే పీక్ అవర్స్‌లో నిరంతరాయంగా విద్యుత్ అందించేందుకు ఈ ప్లాంట్లు దోహదపడతాయని తెలిపారు. తగిన పెట్టుబడులు, భాగస్వామ్యంతో వీటిని ఏర్పాటు చేసుకునే అవకాశం ఉందని, సమీపంలోని గోదావరి నది నుంచి నీటిని వినియోగించుకునే వెసులుబాటు కూడా ఉందన్నారు. ఈ సందర్భంగా అమెరికన్ ప్రతినిధి బృందాన్ని సింగరేణి గనులు, కొత్తగూడెంలోని జియో సైన్స్ ల్యాబొరేటరీని సందర్శించాలని సీఎండీ ఆహ్వానించారు. ఈ సమావేశంలో అమెరికన్ కాన్సులేట్ పొలిటికల్ అండ్ ఎకనామిక్ చీఫ్ మెరెడిత్ మెజ్లర్, పొలిటికల్ అండ్ ఎకనామిక్ స్పెషలిస్టులు శ్రీమలి కరి, శిబా త్రిపాఠి, కమర్షియల్ స్పెషలిస్ట్ సునేల్ కుమ్మర్ పాల్గొన్నారు. సింగరేణి తరఫున డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్) కె. వెంకటేశ్వర్లు, జనరల్ మేనేజర్లు టి. శ్రీనివాస్, కె. రామదాసు, పంకజ్ కులశ్రేష్ఠ, గురు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సోనాల పాఠశాలలో ఎన్నికల అక్షరాస్యతపై వ్యాసరచన క్విజ్ పోటీలు

సోనాల నవంబర్ 06 (ప్రజాజ్యోతి): భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు విద్యార్థుల్లో ఓటు హక్కు, ప్రజాస్వామ్య విలువలు, ఎన్నికల ప్రక్రియపై అవగాహన పెంపొందించేందుకు పీఎం శ్రీ జెడ్పీహెచ్ఎస్ సోనాల పాఠశాలలో ఎన్నికల అక్షరాస్యత క్లబ్ ఆధ్వర్యంలో వ్యాసరచన, క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 'స్వచ్ఛమైన ఓటరు జాబితా ప్రాముఖ్యత', 'ఓటు హక్కు ప్రాముఖ్యత' అనే అంశాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించగా, ఎన్నికల ఓటరు జాబితా తయారీ, ఈవీఎం, వీవీప్యాట్, పోలింగ్ ప్రక్రియ, ఓట్ల లెక్కింపు తదితర అంశాలపై క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల ద్వారా విద్యార్థులకు ప్రజాస్వామ్య వ్యవస్థపై అవగాహన కల్పించడంతో పాటు బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగడానికి, భవిష్యత్తులో ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకోవడానికి అవసరమైన చైతన్యం కల్పించారు. ముఖ్యంగా యువ ఓటర్లలో ఎన్నికల ప్రక్రియ పట్ల అవగాహన పెంపొందించడం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేంద్ర ప్రసాద్ ఉపాధ్యాయులు ఓస శ్రీనివాస్ విష్ణు చంద్రకాంత్ కుమార్ ఉపాధ్యాయ సిబ్బంది, తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొని విద్యార్థులకు మార్గదర్శనం చేశారు. విద్యార్థుల్లో ప్రజాస్వామ్య స్పృహ, ఎన్నికల పట్ల బాధ్యత, ఓటు విలువను పెంపొందించే ఇటువంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు. ప్రతి విద్యార్థి ఎన్నికల ప్రాముఖ్యతను తెలుసుకొని సమాజంలో ప్రజాస్వామ్య విలువలను ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు.



కోటపల్లి ఎస్సీ హాస్టల్ నిర్మాణంలో వివక్ష ఎందుకు?

పాత భవనం కూల్చి రూ.2 కోట్లతో నూతన హాస్టల్ నిర్మించాలి: బీజేపీ నాయకుల డిమాండ్

చెన్నూరు నియోజకవర్గం, నవంబర్ 6 (ప్రజాజ్యోతి): కోటపల్లి మండలంలోని ఎస్సీ బాలుర హాస్టల్ నిర్మాణం విషయంలో వివక్ష చూపుతున్నారని బీజేపీ నాయకులు ఆరోపించారు. జైపూర్‌లో పాత ఎస్సీ హాస్టల్ భవనాన్ని కూల్చివేసి రూ. 1.81 కోట్లతో నూతన భవనం నిర్మిస్తుండగా, కోటపల్లిలో మాత్రం పాత హాస్టల్ భవనాన్ని అలాగే ఉంచి, రూ. 90 లక్షలతో హైస్కూల్ క్రీడా మైదానంలో కొత్త హాస్టల్ నిర్మాణం చేపట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కోటపల్లిలో ఇప్పటికే మోడల్ స్కూల్, హైస్కూల్ ఉన్నాయని, హైస్కూల్ మైదానం విస్తీర్ణం తక్కువగా ఉండటంతో భవిష్యత్తులో క్రీడా అభివృద్ధికి ఆటంకం కలిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నిర్మాణం వల్ల క్రీడా మైదానం మరింత కుదించుకుపోతుందని పేర్కొన్నారు. కోటపల్లి, వేమనపల్లి మండలాల విద్యార్థుల విద్యా అవసరాలను దృష్టిలో ఉంచుకుని స్థానికంగానే మెరుగైన వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ బాలుర గురుకుల పాఠశాల జైపూర్‌లో ఉండటంతో ఆయా మండలాల విద్యార్థులు అక్కడికి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని అన్నారు. అదేవిధంగా ముఖ్యమంత్రి ప్రతిపాదించిన ఇంటిగ్రేటెడ్ పాఠశాలను కూడా మంతెనిలోని సోమనపల్లిలో నిర్మించడం వల్ల కోటపల్లి, వేమనపల్లి మండలాల విద్యార్థులకు దూరభారం పెరుగుతుందని విమర్శించారు. విద్యార్థుల సౌకర్యాలు, స్థానిక అవసరాలను పరిగణనలోకి తీసుకుని అభివృద్ధి పనులు చేపట్టాలని



సూచించారు. కోటపల్లిలోని పాత ఎస్సీ హాస్టల్ భవనాన్ని కూల్చివేసి, అదే స్థలంలో రూ. 2 కోట్ల వ్యయంతో అన్ని సౌకర్యాలతో నూతన హాస్టల్ నిర్మించాలని మంత్రి, ఎమ్మెల్యే డా. గడ్డం వివేక్ వెంకట స్వామిని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ విషయంలో ప్రభుత్వం వెంటనే స్పందించి కోటపల్లి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి సంబంధించి విడుదల చేసిన ప్రకటనలో మాజీ ఎంపీపీ, మంచిర్యాల జిల్లా బీజేపీ కార్యదర్శి మంత్రి సురేఖ రామయ్య, కోటపల్లి మండల బీజేపీ అధ్యక్షుడు పెద్దింటి స్వప్న, పున్నం చందు, మండల ప్రధాన కార్యదర్శులు కందుల వెంకటేష్, వడ్లకొండ రాజేష్, ఉపాధ్యక్షులు పెద్దింటి లక్ష్మణ్, ఇప్ప సంపత్, రాంటెంకి తిరుపతి తదితరులు పేర్కొన్నారు.

50 ఏళ్ల నిరీక్షణకు తెర.. షెట్పల్లిలో హైమాస్ట్ లైట్‌కు శంకుస్థాపన



గ్రామ ప్రజల చిరకాల కోరికను నెరవేర్చిన మంత్రి వివేక్ వెంకటస్వామి

చెన్నూరు నియోజకవర్గం, నవంబర్ 6 (ప్రజాజ్యోతి): కోటపల్లి మండలం షెట్పల్లి గ్రామ ప్రజల 50 ఏళ్ల చిరకాల కోరిక ఎట్టకేలకు నెరవేరనుంది. గ్రామంలోని బస్టాప్ (రోడ్డం) వద్ద హైమాస్ట్ లైట్ ఏర్పాటుకు రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మంత్రి గోపీకృష్ణ మాట్లాడుతూ.. దాదాపు ఐదు దశాబ్దాలుగా గ్రామ ప్రజలు ఎదురుచూస్తున్న హైమాస్ట్ లైట్ ఏర్పాటు కల సాకారం కావడం ఆనందంగా ఉందన్నారు. బస్టాప్ వద్ద సరైన వెలుతురు లేకపోవడంతో రాత్రి వేళల్లో రైతులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కొన్నిసార్లు ప్రమాదాలు కూడా చోటుచేసుకుంటున్నాయని తెలిపారు. హైమాస్ట్ లైట్ ఏర్పాటుతో ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మంత్రి వివేక్ వెంకటస్వామి సహకారంతో షెట్పల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని సర్పంచ్ పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధికి అండగా నిలుస్తున్న మంత్రికి గ్రామ ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోటపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాట్రాల మల్లయ్య, ఉపాధ్యక్షుడు తోటపల్లి సుధాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి కొండు వెంకటేష్, బన్సీ నాయక్, తోట అశోక్, గుర్రం సమ్మన్న, వార్డు సభ్యులు, వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు ఐతే తిరుపతి రెడ్డి, చల్ల రమేష్ రెడ్డి, చిట్యాల తిరుపతి, ఎం.డి. సలీం, శ్రీనివాస్ రెడ్డి, సందీప్ రెడ్డి, జంగిలి రాకేష్, పవన్ రెడ్డి, అసంపల్లి మోహన్, కొత్తపల్లి రామ్, కాశీపేట లచ్చన్న, చిట్యాల రవి తదితరులు పాల్గొన్నారు.

గన్ని బ్యాగుల డబ్బులు విడుదల



బోథ్, నవంబర్ 6 (ప్రజా జ్యోతి) గత రబీ సీజన్లో రైతులు మొక్కజొన్న అమ్మకాల సందర్భంగా సొంతంగా కొనుగోలు చేసిన గన్ని బ్యాగుల డబ్బులు విడుదలైనట్టు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి తెలిపారు. శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో మార్క్ ఫెడ్ జిల్లా మేనేజర్ మహేష్ కుమార్ కు మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి రైతుల ఎదుర్కొంటున్న పలు సమస్యలపై వినతి పత్రం అందించారు. బోథ్ వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో బోథ్ మండలంలో 29,399 బ్యాగులకు గాను 6,50,011.89 రూపాయలు సోనాల మండల పరిధిలో 12152 బ్యాగులకు గాను 2,68,680.72 రూపాయలు జిల్లా వ్యాప్తంగా 11,44,081.95 రూపాయలు విడుదలైనట్లు తెలిపారు. రైతులెవరు దళారుల మాయలో పడి తమ పంటను తక్కువ ధరలు అమ్ముకోవద్దని రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ప్రతి గింజ కొనుగోలు చేస్తుందని తెలిపారు. రెండు మూడు రోజుల్లో జొన్న పంటకు సంబంధించిన గన్ని బ్యాగుల డబ్బులు కూడా విడుదల అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

చెత్తాచెదారంతో నిండిన కాగజ్ నగర్ నిజాముద్దీన్ కాలనీ! ఎస్బీఐ బ్యాంకు పక్కనే అపరిశుభ్ర వాతావరణం

పండుగ వేళ కూడా పట్టించుకోని అధికారులు





నవంబర్6,సిర్పూర్-టి కానిస్టేన్సి రెస్పాండెంట్ కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) నియోజక వర్గంలోని సిర్పూర్ కాగజ్నగర్ మండలం పట్టణంలోని నిజాముద్దీన్ కాలనీలో పారిశుద్ధ్యం పూర్తిగా పడకేసింది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కాగజ్ నగర్ (ఎస్బిఐ) బ్యాంకు పక్కనే ఉన్న చెత్తా చెదారంతో నిండిపోయి అపరిశుభ్ర వాతావరణం నెలకొంది. పండుగ వేళ కాలనీలు పరిశుభ్రంగా ఉండాల్సి ఉండగా అందుకు విరుద్ధంగా ఈ ప్రాంతం చెత్త కుప్పలతో దర్శనమిస్తోంది. ఈ ప్రాంతంలో ఎస్బీఐ బ్యాంకుతో పాటు ఎక్సైజ్ కార్యాలయం ఉండటంతో నిత్యం పలువురు ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. చుట్టుపక్కల కూరగాయల విక్రయాలు కూడా జరుగుతుండటంతో స్థానికులు, వ్యాపారులు, బ్యాంకు పనుల నిమిత్తం వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికే రవాణా సౌకర్యాలు అంతంత మాత్రంగా ఉన్న ఈ ప్రాంతంలో చెత్తాచెదారం పేరుకుపోవడంతో పరిస్థితి మరింత ఇబ్బందికరంగా మారింది. చెత్తను ఎప్పటికప్పుడు తొలగించకపోవడంతో పరిసరాలు అపరి శుభ్రంగా మారుతున్నా యని స్థానికులు వాపోతున్నారు. పండుగ సమయంలో నైనా ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి కాలనీలను పరిశుభ్రంగా ఉంచాల్సిన అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి నిజాముద్దీన్ కాలనీలో పేరుకుపోయిన చెత్తా చెదారాన్ని తొలగించి, ప్రతిరోజూ పారిశుద్ధ్య పనులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

నోటీసులు అందు కున్న 3000 మంది సర్సిల్క్ నివాసితులు ఆందోళన చెందవద్దు

క్వీడేటర్ తో ప్రభుత్వంతో మాట్లాడి సమస్యను సమస్య ను పరిష్కరిస్తామని భరోసా కల్పించిన సిర్పూర్ (టి) ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ రావు



నవంబర్6,సిర్పూర్ -టి నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)నియోజక వర్గంలోని కాగజ్ నగర్ మండలం సర్ సిల్క్ కంపెనీ పరిసర ప్రాంతాల్లో నివాసం ఉంటున్న దాదాపు 3,000 మందికి రెవెన్యూ శాఖ అధికారులు ఎవిక్షన్ నోటీసులు ఇవ్వడం జరిగిందని సిర్పూర్ (టి) శాసన సభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. సర్ సిల్క్ నివాసితులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అటు లిక్విడేటర్ తో, ఇటు ప్రభుత్వంతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని భరోసానిచ్చారు. పుకార్లను నమ్మకుండా ఓపిగ్గా ఉండాలని, సమస్యను పరిష్కరించే పూర్తి బాధ్యత తనదేనని తెలిపారు.

ఆకట్టుకున్న ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ దండారి నృత్యం

కుమ్మరికుంట ఆదివాసి ఉత్సవాల్లో ఉత్సాహంగా పాల్గొన్న ఎమ్మెల్యే



ఖానాపూర్ నవంబర్ 6 (ప్రజా జ్యోతి) నియోజకవర్గంలో జరిగిన గిరిజన ఆదివాసి సాంప్రదాయ దండారి ఉత్సవాల్లో పాల్గొన్న శాసనసభ్యులు బొజ్జు పటేల్ నృత్యం ఆదివాసులతోపాటు ఇతర చూపర్లను ఆకట్టుకున్నారు ఉట్నూర్ మండలం కుమ్మరికుంట గ్రామంలో నిర్వహించిన దండారి ఉత్సవాల్లో స్థానికులతో కలిసి ఆదివాసీ సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే దండారి ఉత్సవాల్లో గ్రామస్థులతో కలిసి ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలు మన పూర్వీకుల తాత ముత్తాతల నుంచి వారసత్వంగా వస్తున్న గొప్ప సంపద అని అన్నారు. దండారి వంటి సంప్రదాయ ఉత్సవాలు ఆదివాసీల ఐక్యతకు, సంస్కృతి పరిరక్షణకు ప్రతీకలని పేర్కొన్నారు. ఇలాంటి సంప్రదాయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే బొజ్జు పటేల్ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ఆదివాసీ నాయకులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

అధికారంలో ఉన్నా.. లేకున్నా అభివృద్ధే లక్ష్యం!

సిరికొండ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా: మాజీ సర్పంచ్ పెంటన్న



సిరికొండ, నవంబర్ 6 (ప్రజాజ్యోతి) అధికారంలో ఉన్నా లేకున్నా గ్రామ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని సిరికొండ మాజీ సర్పంచ్ పెంటన్న అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టిన సందర్భంగా ఆయన మాట్లాడారు. గత పదేళ్లలో గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులను కొనసాగించడంతో పాటు, రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సహకారంతో సిరికొండలో మరిన్ని సీసీ రోడ్ల నిర్మాణంతో పాటు ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని చెప్పారు. గ్రామ ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్లు బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అధిక సాంద్రత పద్ధతితో పత్తి సాగు.. రైతులకు అధిక లాభాలు!

--కిషన్ క్రాంతి పథకంతో పత్తి రైతులకు ఆర్థిక భరోసా



నేరడిగొండ, నవంబర్ 06 (ప్రజాజ్యోతి): పత్తి రైతులను ఆర్థికంగా బలోపేతం చేయడంతో పాటు, ఆధునిక సాగు పద్ధతుల ద్వారా తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం 'కిషన్ క్రాంతి' పథకాన్ని అమలు చేస్తోందని తేజాపూర్ వ్యవసాయ అధికారి శ్యామ్ అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం మండలంలోని తేజాపూర్ పరిధిలో నూజివీడు సీడ్స్ సంస్థకు చెందిన 'అరబిత' పత్తి పంట క్షేత్ర ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి వ్యవసాయ అధికారి శ్యామ్‌తో పాటు టీఎం జైకుమార్, ఎంఓ మహేందర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ క్షేత్ర ప్రదర్శనలో గ్రామానికి చెందిన పలువురు రైతులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి శ్యామ్ మాట్లాడుతూ.. అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగు చేయడం వల్ల తక్కువ వ్యవధిలోనే పంటను పూర్తిచేసి, అనంతరం రబీ తదితర పంటలు సాగు చేసుకునేందుకు అవకాశం ఉంటుందని వివరించారు. తద్వారా రైతులు ఒకే వ్యవసాయ సీజన్‌పై ఆధారపడకుండా అదనపు ఆదాయం పొందవచ్చని పేర్కొన్నారు. రైతులు సంప్రదాయ సాగు విధానాలకు తోడు ఆధునిక వ్యవసాయ సాంకేతికతను అందిపుచ్చుకోవాలని, సాగు ఖర్చులను తగ్గించుకుంటూ నాణ్యమైన దిగుబడులు సాధించే దిశగా ముందుకు సాగాలని ఆయన సూచించారు. ఇలాంటి క్షేత్ర ప్రదర్శనల ద్వారా రైతులకు ఆధునిక సాగు విధానాలపై అవగాహన పెరుగుతుందని తెలిపారు.

స్థానికంగానే 125 రోజుల ఉపాధి కల్పించాలి

కూలీల వలసల నివారణకు చర్యలు చేపట్టాలి

జిల్లా కలెక్టర్ కె. హరిత,



ఆసిఫాబాద్ నవంబర్ 6 ప్రజా జ్యోతి ఉపాధి కోసం కూలీలు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లకుండా స్థానికంగానే వి.బి.జి. రామ్ జీ పథకం ద్వారా 125 రోజుల పని కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజీవ్ జాజు అధికారులను ఆదేశించారు. శుక్రవారం సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు అంశాలపై సమీక్షించారు.ఈ సందర్భంగా ఉపాధి హామీ పనులు, తాగునీటి సరఫరా, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, పాఠశాలల్లో మౌలిక వసతులు, అంగన్‌వాడీ భవనాల నిర్మాణ పురోగతిని సమీక్షించారు. వేసవిలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. సంక్షేమ పథకాల అమలులో అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టరేట్ నుంచి కలెక్టర్ కె. హరిత, అదనపు కలెక్టర్ యువరాజ్ మర్మాట్, సబ్ కలెక్టర్ హర్ష చౌదరి,ఆర్డీఓ లోకేశ్వరరావు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు

గోమాతను పూజిస్తే సకల శుభాలు కలుగుతాయి

శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి దేవస్థానంలో ఘనంగా గోవత్స ద్వాదశి వేడుకలు

వేద పండితులు నిమ్మగడ్డ సందీప్ శర్మ వెల్లడి



ఖానాపూర్ నవంబర్ 6 (ప్రజాజ్యోతి)ఖానాపూర్ పట్టణంలోని పద్మావతి నగర్‌లో వెలసిన శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి దేవస్థానంలో శుక్రవారం ఉదయం గోవత్స ద్వాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో గోమాతను, దూడను ప్రత్యేకంగా అలంకరించి శాస్త్రోక్తంగా గోపూజ జరిపించారు.ఈ సందర్భంగా ఆలయ పురోహితులు వేద పండితులు నిమ్మగడ్డ సందీప్ శర్మ మాట్లాడుతూ.. సనాతన ధర్మంలో గోమాతకు విశిష్ట స్థానం ఉందని, గోవత్స ద్వాదశి నాడు ఆవుతో పాటు దూడను పూజించడం వల్ల సకల శుభాలు కలుగుతాయని తెలిపారు. గోపూజ, గోసేవ మహత్యం గురించి వివరిస్తూ.. గోవును పూజిస్తే సమస్త దేవతలను ఆరాధించినంత పుణ్యఫలం దక్కుతుందని పేర్కొన్నారు. అనంతరం భక్తులు గోమాతకు ప్రదక్షిణలు చేసి, నైవేద్యం సమర్పించి ఆశీస్సులు అందుకున్నారు. ఈ పూజా కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు అడ్డగట్ల రాజన్నతో పాటు రమేష్, లింగాల రాము, లక్ష్మణ్, తుమ్మన్ పెళ్లి లక్ష్మణ్, సుధాకర్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు. మహిళలు, కాలనీవాసులు, పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై గోపూజలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు

వెలవెలబోతున్న ఇస్సూర్ చెక్‌పోస్ట్: అధికారుల నిఘా ఏదీ?



నేరడిగొండ, నవంబర్ 06 (ప్రజాజ్యోతి): నేరడిగొండ మండలంలోని ఇస్సూర్ వద్ద ఉన్న అటవీ శాఖ తనిఖీ కేంద్రం (చెక్ పోస్ట్) అధికారుల నిర్లక్ష్యానికి నిలయంగా మారింది. 24 గంటల పాటు నిరంతరం నిఘా ఉంచి, అడవుల రక్షణతో పాటు అనుమానాస్పద వాహనాలను తనిఖీ చేయాల్సిన చోట సిబ్బంది తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారని స్థానిక ప్రజలు, వాహనదారులు తీవ్రంగా ఆరోపిస్తున్నారు.శుక్రవారం ఈ తనిఖీ కేంద్రం వద్ద ఏ ఒక్క అధికారి గానీ, సిబ్బంది గానీ అందుబాటులో లేకపోవడంతో కుర్చీలన్నీ ఖాళీగా దర్శనమిచ్చాయి. నిత్యం పదుల సంఖ్యలో వాహనాలు అటుగా వెళ్తున్నప్పటికీ, ఏ ఒక్క వాహనాన్ని కూడా తనిఖీ చేయకుండానే వదిలేస్తుండడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సరిహద్దు ప్రాంతాల నుండి ఏ రకమైన అక్రమ రవాణా జరుగుతుందోనని ఆందోళన చెందుతున్నారు. కోట్లాది రూపాయలు వెచ్చించి ఏర్పాటు చేసిన చెక్‌పోస్టులు సిబ్బంది లేక వెలవెలబోతుండడం అధికారుల పర్యవేక్షణా లోపానికి అద్దం పడుతోందని స్థానికులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, ఇస్సూర్ అటవీ తనిఖీ కేంద్రం వద్ద నిరంతరం తనిఖీలు నిర్వహించేలా తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

గుస్సాడి, దండారి వేడుకల్లో పాల్గొన్న ఆత్రం సుగుణక్క

ఆదివాసీ సంప్రదాయ దుస్తుల్లో సందడి.. గ్రామ సమస్యలపై ఆరా



కెరమెరి, నవంబర్ 6 ప్రజా జ్యోతి కెరమెరి మండలంలోని రాంజీగూడ, భీమన్ గొంది గ్రామాల్లో నిర్వహించిన గుస్సాడి, దండారి వేడుకల్లో డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క పాల్గొన్నారు. ఆదివాసీ సంప్రదాయ దుస్తులు ధరించి వేడుకల్లో పాల్గొన్న ఆమెకు గ్రామస్థులు డోలు వాయిద్యాల మధ్య ఘన స్వాగతం పలికారు.అనంతరం గుస్సాడి, దండారి నృత్య ప్రదర్శనలను ఆసక్తిగా తిలకించి ఆదివాసీ కళాకారులను అభినందించారు. ఈ సందర్భంగా గ్రామస్థులతో సమావేశమై గ్రామాల్లో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే గుస్సాడి, దండారి వేడుకల నిర్వహణకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రత్యేక నిధులు మంజూరు చేసిందని సుగుణక్క తెలిపారు. ప్రతి గ్రామంలో దండారి వేడుకల నిర్వహణకు ప్రత్యేక షెడ్లు నిర్మించాలని ప్రభుత్వానికి నివేదించినట్లు పేర్కొన్నారు. గ్రామ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గొయగం సర్పంచ్ ఆత్రం ఆనంద్ రావు, ఉప సర్పంచ్ రాందాస్, సుజాయిత్ ఖాన్, షేక్ ఫరూక్, ఆత్రం తిరుపతి, సిడాం తిరుపతి తదితర కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

రాజన్నపల్లెలో కోలాహలంగా దండారి సంబరాలు



సోనాల, నవంబర్ 06 (ప్రజాజ్యోతి):సోనాల మండలంలోని రాజన్నపల్లె గ్రామంలో ఆదివాసీ గిరిజనుల సంస్కృతికి ప్రతీక అయిన అత్యంత వైభవమైన 'దండారి సంబరాలు' అత్యంత ఘనంగా ప్రారంభమయ్యాయి. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొనగా, గిరిజన సాంప్రదాయ డప్పు చప్పుళ్లు, పాటలతో మారుమోగుతోంది.ఈ వేడుకల్లో భాగంగా, రాజన్నపల్లె యువతీయువకులు, గ్రామ పెద్దలు సాంప్రదాయ వేషధారణలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. నెమలి ఈకలు ధరించి, గజ్జెల చప్పుళ్లతో వీరు చేసే గుస్సాడీ నృత్యాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి.గ్రామ పెద్దల పర్యవేక్షణలో దండారి బృందాలు ఇంటింటికీ తిరుగుతూ ఆశీర్వాదాలు తీసుకోవడం, రాత్రి సమయాల్లో సామూహిక నృత్యాలు చేయడం ఈ ఉత్సవాల ప్రత్యేకత. ప్రకృతిని ఆరాధిస్తూ, పూర్వీకుల సంప్రదాయాలను కాపాడుతూ నిర్వహించే ఈ వేడుకలను తిలకించడానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి కూడా పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చారు.ఈ కార్యక్రమంలో సోనాల మాజీ సర్పంచ్ సోయం బాపురావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామాయి రాము, మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

గ్రామాలకు కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుల నియామకం

-గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

-బోథ్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మెరుగు భోజన్న



బోథ్, నవంబర్ 6 (ప్రజా జ్యోతి) బోథ్ మండలంలో కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేసే లక్ష్యంతో పొచ్చెర, చింతగూడ గ్రామాలకు నూతన గ్రామ అధ్యక్షులను నియమించారు. పొచ్చెర గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఆలపాటి శ్రీకాంత్ రెడ్డి, చింతగూడ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా గోడం రమేష్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మెరుగు భోజన్న మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ సంస్థాగత బలోపేతంలో గ్రామ అధ్యక్షుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. గ్రామస్థాయిలో కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ఆలపాటి అచ్యుతానంద్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు నడికుంట ప్రవీణ్,పొచ్చెర మాజీ ఉప సర్పంచ్ యాటకరి నారాయణ, అశన్న తదితరులు పాల్గొన్నారు.

సొంతింటి హామీ అమలుకు సిఐటీయూ డిమాండ్



రామకృష్ణాపూర్,నవంబర్ 6 (ప్రజా జ్యోతి):సింగరేణి కార్మికుల సొంతింటి కలను నెరవేర్చడంలో జాప్యం చేస్తే కార్మికులందరినీ ఏకం చేసి వినూత్న పోరాటాలు చేపడతామని సీఐటీయూ డిప్యూటీ జనరల్ సెక్రటరీ రాజేందర్, బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్. వెంకటస్వామి హెచ్చరించారు. రామకృష్ణాపూర్ సీహెచ్‌పీలో కార్మికులతో మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న యాక్టింగ్ ప్రమోషన్లు వెంటనే కల్పించాలని, సీఎంపీఎఫ్ నిల్వలపై స్పష్టత ఇవ్వాలని, సంస్థకు రావాల్సిన బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. సింగరేణి ఆర్థిక దోపిడీని అరికట్టి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో లింగాల సత్యనారాయణ, గుజ్జు సతీష్, అయిందాల శ్రీనివాస్, అంజన్న తదితరులు పాల్గొన్నారు.

గిరిజన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక గుస్సాడి దండారి

-జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్



సోనాల, నవంబర్ 06 (ప్రజాజ్యోతి):ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలకు గుస్సాడి దండారి ఉత్సవాలు ప్రతీకగా నిలుస్తాయని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ అన్నారు. గిరిజనుల విశిష్టమైన సంస్కృతి, సంప్రదాయాలను భావి తరాలకు అందించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. సోనాల మండలం పార్డి (బి) గ్రామంలో నిర్వహించిన గుస్సాడి దండారి ఉత్సవాల్లో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్, ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి, గుస్సాడి నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వివిధ సంస్కృతులు, సంప్రదాయాలలో ఆదివాసీ సంస్కృతికి ప్రత్యేక స్థానం ఉందన్నారు. గుస్సాడి దండారి వేడుకలు కేవలం పండుగ మాత్రమే కాకుండా గిరిజనుల ఐక్యత, సోదరభావం, ఆత్మీయతకు ప్రతీకగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఒక గ్రామానికి చెందిన దండారి బృందాలు మరో గ్రామానికి వెళ్లి ఉత్సవాల్లో పాల్గొనడం గిరిజనుల మధ్య ఉన్న ఐక్యతకు నిదర్శనమన్నారు. ప్రతి ఒక్కరూ తమ సంస్కృతి, సంప్రదాయాలను గౌరవిస్తూ వాటిని భావితరాలకు పరిచయం చేయాలని సూచించారు. గ్రామస్థులంతా ఐకమత్యంతో ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం అభినందనీయమని, ఈ గ్రామం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. పండుగలను సంప్రదాయ బద్ధంగా, శాంతియుత వాతావరణంలో ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కోరుతూ జిల్లా ప్రజలందరికీ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి, బోథ్ ఎస్ఐ వి. పురుషోత్తం, గ్రామస్థులు, ఆదివాసీ పెద్దలు, యువత తదితరులు పాల్గొన్నారు.

5వ తెలంగాణ పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో సత్తా చాటేందుకు బాసర జోన్ క్రికెట్ జట్ల ఉత్సాహం





ప్రాక్టీస్ మ్యాచ్‌లను వీక్షించి క్రీడాకారులను ప్రోత్సహించిన నిర్మల్ ఎస్పీ డా. జి. జానకి షర్మిల

ఖానాపూర్ నవంబర్ 6 (ప్రజాజ్యోతి)తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న 5వ తెలంగాణ పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్--2026 ఈ నెల 17, 18, 19 తేదీల్లో హైదరాబాద్‌లో జరగనుంది. పోలీస్ సిబ్బందిలో శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం, క్రమశిక్షణ, జట్టు సమన్వయాన్ని పెంపొందించడంతో పాటు క్రీడా ప్రతిభను ప్రోత్సహించడం ఈ పోటీల ముఖ్య ఉద్దేశ మనీ నిర్మల్ జిల్లా ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల అన్నారు ఇందులో భాగంగా క్లస్టర్--బి పరిధిలో నిర్వహించే టి -20 క్రికెట్ పోటీల్లో 21 జట్లు పాల్గొననున్నాయని అన్నారు అయితే ఈ పోటీలకు బాసర జోన్ పోలీస్ క్రికెట్ జట్లు సిద్ధమవుతున్నాయి. ఇందులో భాగంగా నిర్మల్ జిల్లా కొండాపూర్ గ్రామ సమీపంలోని లక్కీ స్పోర్ట్స్ క్రికెట్ అకాడమీలో గత రెండు రోజులుగా ప్రాక్టీస్ మ్యాచ్‌లు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల,అకాడమీని సందర్శించి ప్రాక్టీస్ మ్యాచ్‌లను వీక్షించారు. ఆటగాళ్ల బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్ నైపుణ్యాలతో పాటు జట్టు సమన్వయాన్ని పరిశీలించి క్రీడాకారులను ప్రోత్సహించారు.ప్రాక్టీస్ మ్యాచ్‌ల నిమిత్తం నిర్మల్ జిల్లాకు విచ్చేసిన జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్,సైతం క్రికెట్ మ్యాచ్‌లో పాల్గొని పోలీస్ క్రీడాకారులతో కలిసిఆడి ఉత్సాహపరిచారు అనంతరం నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల,ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, నిర్మల్ డీఎస్పీ పి. శ్రీనివాస్, నిర్మల్ జిల్లా డీవైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. రాబోయే క్రీడా పోటీల్లో బాసర జోన్ క్రికెట్ జట్లు క్రీడా స్ఫూర్తి, క్రమశిక్షణ, జట్టు సమన్వయంతో ఉత్తమ ప్రతిభ కనబరిచి సత్తా చాటాలని, ఈ ఉత్సాహం ఇలాగే కొనసాగి పట్టుదలతో కృషి చేస్తే తప్పకుండా గెలుపు తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ మీట్లో సాధ్యమవుతుందని బాసర్ జోన్ పోలీసులకు పేరు వస్తుందని ఎస్పీ జానకి షర్మిల ఆకాంక్షించారు.

భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ వారి సిఎస్ఆర్ సహకారంతో జిల్లా పరిసర ప్రాంతాల పేషంట్లకు

21 రోజులు వైద్య సేవలు అందించిన లైఫ్ లైన్ ఎక్స్ ప్రెస్ వైద్య సిబ్బంది సేవలు అభినందనీయం

సిర్పూర్(టి)ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ బాబు:

427 మందికి కంటి ఆపరేషన్లు,55 మందికి చెవి ముక్కు గొంతు ఆపరేషన్లు,12 మందికి ప్లాస్టిక్ సర్జరీలు:

5 గురికి ఎముకల సర్జరీలు,500 పైగా పేషెంట్లకు దంత చికిత్సలు చేయడం గొప్ప విషయమని ప్రశంసించారు:

ఉచితంగా కళ్లద్దాలు తీసుకున్న 2124 మంది ప్రజలు ఇంపాక్ట్ ఇండియా ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు:

ప్రజాబంధు ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేషంట్ లకు,వైద్య సిబ్బందికి, ప్రయాణి కులకు 6000 మందికి ఉచిత భోజనం:

సహకరించిన డిఎంహెచ్ఓ,డిసిహెచ్ఎస్,

మున్సిపాలిటీ, రైల్వే సిబ్బందికి ,ఎస్పీఎం యజమాన్యానికి కృతజ్ఞతలు:

శాసనసభ్యులు డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు సిర్పూర్(టి):

నవంబర్ 6,సిర్పూర్-టి కానిస్టెన్సీ కరస్పాండెంట్ ప్రజాజ్యోతి: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)నియోజక వర్గంలోని సిర్పూర్ కాగజ్ నగర్ మండలం పట్టణంలోని రైల్వే స్టేషన్ లో భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ వారి సిఎస్ఆర్ సహకారంతో కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పరిసర ప్రాంతాల పేషంట్లకు 21 రోజులపాటు వైద్య సేవలు అందించిన ఇంపాక్ట్ ఇండియా ఫౌండేషన్ లైఫ్ లైన్ ఎక్స్ ప్రెస్ వైద్య సిబ్బందినీ అభినందించారు. ఇంపాక్ట్ ఇండియా ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా 427 మందికి కంటి ఆపరేషన్లు 55 పందికి చెవి,ముక్కు,గొంతు ఆపరేషన్లు,12 మందికి ప్లాస్టిక్ సర్జరీలు,5గురికి ఎముకల సర్జరీలు 500 పైగా పేషెంట్లకు దంత చికిత్సలు చేయడం అభినందనీయమని కొనియాడారు. ఉచితంగా కళ్లద్దాలు తీసుకున్న 2124 ప్రజలు ఇంపాక్ట్ ఇండియా ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజాబంధు ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేషెంట్లకు, వైద్య సిబ్బందికి, ప్రయాణికులకు 6000 మందికి పైగా ప్రతిరోజు 21 రోజులపాటు ఉచిత భోజనం అందించడం జరిగిందని శాసన సభ్యులు పాల్వాయి హరీష్ బాబు తెలిపారు. సహకరించిన డిఎంహెచ్వో,డిసిహెచ్, మున్సిపాల్, రైల్వే సిబ్బందితోపాటు సిర్పూర్ పేపర్ మిల్ లిమిటెడ్ యజమాన్యానికి పాల్వాయి హరీష్ రావు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంలో సిర్పూర్ (టి) ఎమ్మెల్యే పాల్వ హరీష్ రావు అడిషనల్ కలెక్టర్ యువరాజు మార్మాట్, సబ్ కలెక్టర్ హర్ష చౌదరి, డిఎంహెచ్ఓ సిడం నాగేంద్ర, డిసిహెచ్ఎస్ డా.అవినాష్, డిప్యూటీ డిఎంహెచ్ఓ డా. సీతారాం, ఎస్పిఎం జిఎం శ్రీమన్నారాయణ గిరి, కౌన్సిలర్ శివ గౌడ్ లతో కలిసి సిర్పూర్(టి) ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ రావు గురువారం మాట్లాడుతూ..భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ వారి సిఎస్ఆర్ సహకారంతో గత 21 రోజులుగా కాగజ్నగర్ పట్టణం , కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా పరిసర ప్రాంతాల్లోని రోగులకు వైద్య సేవలు అందించిన లైఫ్ లైన్ ఎక్స్ ప్రెస్ సిబ్బందిని సేవలో అభినందనీయ మని అన్నారు.









తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుడు వేముల లక్ష్మణ్ గౌడ్, ఆత్మహత్య ఘటనపై నిరసనగా

తెలంగాణ ఉద్యమ కారులు సీఎం రేవంత్ రెడ్డి సభ ముట్టడికి పిలుపు ఇచ్చిన నేపథ్యంలో

సిర్పూర్(టి) కాగజ్నగర్ కౌటాల,బెజ్జూర్ చింతలమానేపల్లి, ఉద్యమకారులను పోలీసుల ముందస్తు అరెస్ట్:

ఉద్యమకారుల సమస్య లను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని ఉద్యమ కారుల ఆరోపణ:

ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే అమలు చేయాలని ఉద్యమకారుల డిమాండ్:





నవంబర్ 6,సిర్పూర్-టి నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి: తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులు వేముల లక్ష్మణ్ గౌడ్ ఆత్మహత్య ఘటన పై నిరసనగా సీఎం రేవంత్ రెడ్డి సభ ముట్టడికి ఉద్యమ కారులు పిలుపు నిచ్చిన నేపథ్యంలో కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా లో ఉద్యమకారులను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు.ఉద్యమ కారుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని ఉద్యమ కారులు ఆరోపించారు. తెలంగాణ ఉద్యమ కారుడు వేముల లక్ష్మణ్ గౌడ్ ఆత్మహత్య ఘటన పై ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభను ముట్టడి చేస్తామని పిలుపు నిచ్చిన నేపథ్యంలో పోలీసులు ముందు జాగ్రత్తగా కొమరం భీం జిల్లాలో ఉద్యమ కారులను ఎక్కడికి అక్కడే హౌస్ అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. తెలంగాణ రాష్ట్ర మొట్టమొదట నియోజకవర్గ హెడ్ కోటర్ సిర్పూర్(టి)తో పాటు కాగజ్ నగర్, కౌటాల,చింతల మానేపల్లి,బెజ్జూర్ లో పోలీసులు ముందస్తు ఉద్యమకారులను అరెస్టు చేశారు. ఉద్యమకారులు ముఖ్యమంత్రి సభకు వెళ్లకుండా అడ్డుకునేందుకు పోలీసులు ఉదయం 6 గంటలకు ఇండ్ల నుండి హౌస్ అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ లకు తరలించారు రెండు గంటల తర్వాత వదిలిపెట్టారు. సిర్పూర్ (టి) నియోజకవర్గంలో అరెస్ట్ అయిన ఉద్యమ కారులు మాట్లాడుతూ.ఉద్యమకారులు తమ ప్రాణాలను పణంగా పెట్టి సాధించిన తెలంగాణలో సర్వం కోల్పోయి తినడానికి తిండి లేక ఉండడానికి ఇల్లు లేక ఉపాధి కరువై జీవితం భారమై కుటుంబాలను పోషించు కోవడానికి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేద వ్యక్తం చేశారు. తెలంగాణ కోసం ఇప్పటికే చాలామంది విద్యార్థులు ఆత్మ హత్యలు చేసుకుని వాళ్ళ కుటుంబాలు బిక్కుబిక్కుమంటున్నాయని దుయ్యబట్టారు. మరి కొంతమంది ఆత్మ హత్య చేసుకుంటున్నా రని తెలంగాణ కోసం గత 20 సంవత్సరాలు గా పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో ఉద్యమ కారులకు గుర్తింపు లేక తెలంగాణ ప్రయోజనలు అందక చాలామంది ఉద్యమకారులు ఆశతో ఎదురుచూస్తున్న తరుణంలో గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో ఎలాంటి ప్రయోజనం అందక ప్రస్తుత కాంగ్రెస్ నాయకులు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో ఉద్యమకారుల సమస్యలు పరిష్కరించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఉద్యమకారులను గుర్తించి వారికి ఆర్థిక సాయం చేసి ఉద్యమ కారులకు చేదోడుగా వాదోడుగా అండగా ఉంటామని హామీ ఇచ్చి తెలంగాణ ఉద్యమ కారుల గుర్తింపు కమిటీ పేరుతో కాలయాపన చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ ఉద్యమకారులు మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టడం జరుగు తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిర్పూర్(టి),కౌటాల బెజ్జూర్,చింతల మానేపల్లి ఉద్యమ కారులు పాల్గొన్నారు.

గంజాయి వినియోగ దారులకు ఆసిఫాబాద్ పోలీస్ స్టేషన్‌లో ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహణ

వ్యసన విముక్తికి అవసరమైతే రిహాబిలిటేషన్ కేంద్రాల్లో నేర్పించడా నికి సహకరిస్తాం

గంజాయి కేసుల్లో నమోదైన వారు గతాన్ని పాఠంగా తీసుకొని భవిష్యత్తును సన్మార్గంలో తీర్చిదిద్దుకోవాలి:

మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి.. మంచి మార్గంలో నడుస్తూ భవిష్యత్తును కాపాడుకోవాలి:

డ్రగ్స్ రహిత జిల్లా నిర్మాణమే లక్ష్యం కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ నీతిక పంత్:



నవంబర్ 6,సిర్పూర్-టి కానిస్టెన్సీ కరస్పాండెంట్ ప్రజాజ్యోతి: నషా ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా,ఈగల్ ఫోర్స్ తెలంగాణ సహకారంతో ఈరోజు జిల్లా ఎస్పీ నితికా పంత్,ఆధ్వర్యం.లో గంజాయి వినియో గానికి అలవాటుపడిన వ్యక్తులు, గంజాయి విక్రయాలకు సంబంధం ఉన్న వ్యక్తులను గుర్తించి ఆసిఫాబాద్ పోలీస్ స్టేషన్‌లో ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నీతిక పంత్ వారితో నేరుగా మాట్లాడి గంజాయి వినియోగానికి గల కారణాలు,వారి కుటుంబ నేపథ్యం, ప్రస్తుత జీవన పరిస్థితులు, ఆర్థిక స్థితిగతులు, కుటుంబ పోషణ బాధ్యతలు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. డీఎస్పీ సైతం వారితో మాట్లాడి గంజాయి వినియోగం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు.గంజాయి వినియోగం వల్ల కలిగే శారీరక, మానసిక ఆరోగ్య సమస్యలు, వ్యక్తిగత జీవితంపై పడే ప్రతికూల ప్రభావాలు, కుటుంబ సభ్యులు ఎదుర్కొనే ఇబ్బందులు, ఆర్థికంగా ఎదురయ్యే నష్టాలను వివరించారు. ఒక వ్యక్తి గంజాయి వ్యసనానికి బానిస కావడం వల్ల అతని ఆరోగ్యంతో పాటు కుటుంబ ఆర్థిక పరిస్థితి, కుటుంబ పోషణ, పిల్లల భవిష్యత్తు, కుటుంబ సంబంధాలపై తీవ్ర ప్రభావం పడుతుందని వివరించారు. వ్యసనం కారణంగా కుటుంబాలు ఎదుర్కొనే పరిస్థితులను గుర్తించి, ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.జిల్లాలోని కాగజ్‌నగర్, ఈస్గాం మండలాలతో పాటు మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతాలు, మహారాష్ట్ర లోని చంద్రాపూర్, రాజురా తదితర ప్రాంతాల నుంచి గంజాయి అక్రమ రవాణా,సరఫరా జరిగే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని ఆయా ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్పీ నీతిక పంత్ తెలిపారు.గంజాయి అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగాన్ని అరికట్టేందుకు ప్రత్యేక నిఘా,తనిఖీలు, సమన్వయ చర్యలు చేపడుతున్నామని అన్నారు. గంజాయి సరఫరా వెనుక ఉన్న వ్యక్తుల ను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. గంజాయి వినియోగానికి అలవాటుప డిన వారిని కేవలం నేరస్థులుగా చూడకుండా, వారిలో మార్పు తీసుకు వచ్చి వ్యసనం నుంచి బయటపడేలా చేయడం కూడా పోలీస్ శాఖ లక్ష్యమని తెలిపారు.గంజాయి వ్యసనం నుంచి విముక్తి పొందాలనుకునే వారికి అవసరమైన సహకారం అందిస్తామని, వారి పరిస్థితిని బట్టి అవసరమైతే కొన్ని రోజుల పాటు రిహాబిలిటేషన్ కేంద్రాల్లో ఉంచి, వైద్య నిపుణుల పర్యవేక్షణలో వ్యసన విముక్తి పొందేలా పోలీస్ శాఖ తరఫున ముందుండి సహకరిస్తామని ఎస్పీ నీతిక పంత్ భరోసా కల్పించారు.వ్యసనానికి అలవాటుపడిన వ్యక్తులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి గంజాయిని విడిచిపెట్టాలని, వారి కుటుంబ సభ్యులు కూడా వారికి అండగా నిలిచి సాధారణ జీవనంలోకి తిరిగి వచ్చేలా సహకరించా లని కోరారు.డ్రగ్స్ రహిత జిల్లా నిర్మాణం లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, మాదక ద్రవ్యాల వినియోగం, విక్రయాలు లేదా అక్రమ రవాణా గురించి సమాచారం తెలిస్తే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. మాదకద్రవ్యాల సంబంధిత సమాచారం, ఫిర్యాదుల కోసం 1908 హెల్ప్‌లైన్ నంబర్‌కు లేదా క్రింది వాట్సాప్ నంబర్ 8712671111 కు సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ నీతిక పంత్ తెలిపారు. యువత భవిష్యత్తును కాపాడుతూ, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం కోసం డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని, సే నో టు డ్రగ్స్–సే ఎస్ టు లైఫ్ అనే సందేశాన్ని ప్రతి ఒక్కరూ పాటించాలని జిల్లా ఎస్పీ నితికా పంత్, తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ డీఎస్పీ అశోక్, ఆసిఫాబాద్ టౌన్ సిఐ రవి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

ఘనంగా ప్రారంభమైన ఉపాధి హామీ సీనియర్ మేట్ల శిక్షణా కార్యక్రమం



సోనాల, నంబర్ 06 (ప్రజాజ్యోతి):సోనాల మండల పరిధిలో సీనియర్ మేట్లకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. గ్రామాల్లో ఉపాధి పనులను క్షేత్రస్థాయిలో నడిపించడంలో మేట్ల పాత్ర ఎంతో కీలకమని ఈ సందర్భంగా అధికారులు పేర్కొన్నారు.ఈ శిక్షణా కార్యక్రమంలో భాగంగా మేట్లకు చట్టంలోని కొత్త మార్గదర్శకాలు, పనుల కొలతలు తీసే విధానం, మస్టర్ రోల్ల నిర్వహణ మరియు ఆన్‌లైన్ నమోదు గురించి వివరించడమైనది.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. మేట్లు ప్రతి కూలీకి పనుల్లో సమాన అవకాశం కల్పించాలని, రికార్డులను పక్కాగా నిర్వహించాలని, ఏలాంటి పొరపాట్లకు తావులేకుండా పనులు జరగాలని స్పష్టం చేశారు.ఈ శిక్షణా కార్యక్రమంలో ఎంపీడీవో రత్నాకర్ రావు, పంచాయతీ కార్యదర్శులు, మరియు మండలంలోని వివిధ గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో సీనియర్ మేట్లు పాల్గొన్నారు.

వివేకవర్ధని కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు.

కష్టపడి చదివి ఉన్నత ఫలితాలు సాధించాలి: కరస్పాండెంట్ ఊదరి చంద్రకాంత్.



మందమర్రి నవంబర్ 06, (ప్రజాజ్యోతి): విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రాధాన్యమిస్తూ మెరుగైన విద్యాబోధన, సౌకర్యాలు కల్పిస్తున్నామని వివేకవర్ధని డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ ఊదరి చంద్రకాంత్ అన్నారు. మంచిర్యాల జిల్లాకు చెందిన ఇంటర్ విద్యార్థుల ఫ్రెషర్స్ డే వేడుకలు శుక్రవారం స్థానిక శ్రీ కన్వెన్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చంద్రకాంత్ మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత ఫలితాలు సాధించాలని, తల్లిదండ్రులు తమపై పెట్టుకున్న ఆశయాలను నెరవేర్చాలని సూచించారు. కార్పొరేట్ కళాశాలలకు దీటుగా తమ కళాశాలలో మెరుగైన విద్యాబోధనతో పాటు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. జిల్లాకు చెందిన పలువురు విద్యార్థులు వరంగల్, హైదరాబాద్‌తో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని రాజమండ్రి వంటి దూర ప్రాంతాలకు వెళ్లి లక్షలాది రూపాయలు ఫీజులు చెల్లిస్తూ చదువుకుంటున్నారని పేర్కొన్నారు. దూరపు కొండలు నునుపు అన్న విషయాన్ని గుర్తించి, స్థానికంగానే నాణ్య మైన విద్య అందిస్తున్న కళాశాలలను ఆదరించాలని కోరారు.

ప్రతీ దండారీలకు ప్రత్యేక షెడ్డు నిర్మాణానికి కృషి

మాజీ ఎంపీ సోయం బాపూ రావు



ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 6, (ప్రజా జ్యోతి) సంస్కృతి సంప్ర దాయంలో బాగం గా ఆదివాసీ గిరిజనులు పవిత్రంగా ప్రతీ దీపావళికి ముందు జరుపుకునే దండారి ఉత్సవాలకు ప్రత్యేక షెడ్ లు నిర్మాణానికి కృషి చేస్తానని మాజీ ఎంపీ, రాజ్ గోండు సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు సోయం బాపూరావు అన్నారు. శుక్రవారం పలు గ్రామాల్లో జరిగినదం డారి ఉత్సవాల్లో మాజీ ఎం పీ, రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు సోయం బాపూరావు పాల్గొన్నారు.ఆదిలాబాద్ జిల్లా సాత్నాల మండలం లోని జామిని గ్రామంలో నిర్వహించిన ఆదివాసీల సంప్రదాయ పం డుగైన దండారి ఉత్సవాల్లో మాజీ ఎంపీ మాజీ ఎమ్మెల్లే రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు సోయం బా పూరావు పాల్గొని నృత్యాలు చేశారు. ముందుగా గ్రామ స్తులు ఆయనకి ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. కళాకారులు సంప్రదాయ వేషధారణ లో చేసిన నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలను ఆసక్తిగా తిల కించారు. ఆదివాసీ సంస్కృ తి, సంప్రదాయాలు, ఆచార వ్యవహా రాలు మన ప్రాంతా నికి ప్రత్యేక గుర్తింపు నిస్తా యని పేర్కొన్నా రు. అలాగే ప్రతి దండారిలకు షెడ్డుని ర్మించాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని దానిని కూడా సాధిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తొమ్మిది తెగల ఆదివాసీ జే ఏ సీ చేర్మెన్ చుంచు రామ కృష్ణ దొర,అడప కోశేరావు, తానాజీ, పురుషోత్తం, మోహన్ రావు, కనక తులసి రామ్ తదితరులు పాల్గొన్నారు.

9న ఆదిలాబాద్ ఐటీ టవర్ కు ప్రారంభోత్సవం

ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీ ధర్‌బాబు రాక డీసీసీ అధ్యక్షులు డా. నరేష్ జాదవ్

కేటీఆర్ సొంత చెల్లి చేసిన విమర్శలకు సమాధానం చెప్పలేక కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆరోపణలు

ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 6,(ప్రజా జ్యోతి) ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో నిర్మించిన ఐటీ టవర్ కు ఈ నెల 9న ప్రారంభోత్సవం చే యనున్నట్లు డిసిసి అధ్యక్షు డు డాక్టర్ నరేష్ జాదవ్ తెలిపారు. ఈ టవర్ ప్రారంబో త్సవానికి రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు రానున్నారని ఆదిలా బాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డా.నరేష్ జాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోనూ తనంగా నిర్మించిన ఐటీటవర్ ను ప్రారంభించనున్నట్లు వెల్లడించారు.శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వ హించిన విలేకరుల సమావేశంలో డా.నరేష్ జాదవ్ మాట్లాడుతూ, ఆదిలాబాద్ జిల్లాను ఐటీ రంగంలో అభి వృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని అన్నారు. ఐటీటవర్ ప్రారంభం తో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు, నైపుణ్యాభివృద్ధి, ఐటీ రంగంలో ఉద్యోగ అవకాశాలకు కొత్త మార్గాలు ఏర్పడతాయని ఆశా భావం వ్యక్తం చేశారు. గతంలో అభివృద్ధికి నోచుకోని ఆదిలాబాద్ జిల్లా కు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అభివృద్ధి ఫలాలను అందిస్తోందని పేర్కొన్నారు. దీపా వళి పండుగ సందర్భంగా నూతనంగా ఇందిరమ్మ ఇ ళ్లను నిర్మించుకున్న పేదకు టుంబాలన్నీ తమ ఇళ్లలో సంతోషంగా ఇందిరమ్మ సంబురాలు జరుపుకోవాలని డా. నరేష్ జాదవ్ కోరారు. పేదల సొంతింటి కలను సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.ఇటీవల ఆదిలాబాద్ జిల్లాకు వచ్చిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముందుగా తన సొంత సోదరి ఇంద్రవెల్లిలో చేసిన విమర్శలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.చనాకా కోరాట బ్యారేజ్ నిర్మాణాన్ని రూ.350 కోట్ల అంచనా తో ప్రారంభించి, చివరకు రూ.1,800 కోట్లకు పెంచిన వ్యవహారం లో అవి నీతి జరిగిందని, జిల్లాలో ఒక్క ఎకరాకు కూడా సాగు నీరు అందించలేదని ఆయ న ఆరోపించారు. ఈ అంశా లపై కవిత చేసిన విమర్శల కు సమాధానంచెప్పకుండా, ప్రజల దృష్టిని మళ్లిం చేందు కు కాంగ్రెస్ ప్రభుత్వం పై వి మర్శలు చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు.గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని అప్పు ల కుప్పగా మార్చారని, కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో భారీ అవక తవకలు జరి గాయని, కమీషన్ల కోసమే ప్రాజెక్టుల అంచనాలు పెంచి దోచుకు తిన్నారని ఆయన అన్నారు. వేల కోట్ల రూపా యలు ఖర్చు చేసి రైతులకు సాగునీరు అందించలేకపోయారని విమర్శించా రు. ఎల్‌నినో ప్రభావాన్ని కూడా రాజకీయాలకు వాడుకోవడం సిగ్గుచేటు అని అన్నారు. దేశవ్యాప్తంగా ఎల్‌నినో ప్రభావంతో వాతావ రణ పరిస్థితుల్లో మార్పులు, వర్షాభావ పరిస్థితులు ఏర్పడుతుంటే, తెలంగాణ రాష్ట్రంలోనే కరువు ఏర్పడినట్లు కేటీఆర్ మాట్లాడటం బాధ్యతారాహి త్యమని డా.నరేష్ జాదవ్ విమర్శించారు. ప్రకృతి వైప రీత్యాలను కూడా రాజకీయ విమర్శలకు ఉపయోగించు కోవడం సరికాదని హితవు పలికారు.రైతుల కష్టాలు తెలిసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని, రైతులకు అండగా నిలవడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. రాష్ట్రంలో కరువు ప్రభా వం ఉన్న మండలాలను క రువు మండలాలుగా ప్రకటించి రైతులను ఆర్థికంగా ఆదుకోవడానికి రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోంద ని ఆయన అన్నారు. ప్రతి ఇంటికి సంక్షేమ ఫ లాలు అందిస్తున్న ఇందిర మ్మ ప్రజా ప్రభుత్వం ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తోందని డా.నరేష్ జాదవ్ తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం.రూ.500కే గ్యాస్ సిలిండర్.అర్హులైన కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్. రైతులకు రూ.2 లక్షల వరకు పంట రుణమాఫీ. అర్హులైన పేదకు టుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు.అర్హులైన పేదలకు కొత్త రేషన్ కార్డుల పంపిణీ ఇలా రాష్ట్రంలోని ప్రతి అర్హ మైన కుటుంబానికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చే కూరుతోందని ఆయన వివ రించారు.గత పదేళ్ల బీఆర్ ఎస్ పాలనలో కొత్త రేషన్ కార్డుల కోసం పేదలు కార్యాలయాల చుట్టూ తిరిగినా పట్టించుకో లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన పేద కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు అందించిందని గుర్తు చేశారు. త్వరలోనే అర్హులైన ఒంటరి మహిళలు, దివ్యాంగులకు



నూతన పింఛన్లు అందించే దిశగా ప్ర భుత్వం చర్యలు తీసుకుం టోందని తెలిపారు.ప్రజలు మార్పు కోరుకుని కాంగ్రెస్ పార్టీకి అధికా రాన్ని అప్పగిం చారని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ముం దుకు సాగు తోందని అన్నారు.ఆదిలాబాద్ జిల్లా అభి వృద్ధికి ఐటీ టవర్ ఒక కొత్త మైలురాయిగా నిలుస్తుందని, రానున్న రోజుల్లో జిల్లాలో మరిన్ని పరి శ్రమలు, ఉపాధి అవకాశాలు తీసుకురావడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని డా. నరేష్ జాదవ్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మాజీ టీ పీసీసీ జనరల్ సెక్రెటరీ గంద్ర త్ సుజాత, మాజీ మార్కెట్ చైర్మన్ అల్లూరి సంజీవరెడ్డి, మాజీ డిసిసి అధ్యక్షుడు సా జిద్ ఖాన్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఖిజర్ పాషా, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సుధాకర్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ మంగేష్ కుమార్, ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు మునిగేల నర్సింగ్, ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షులు పరమేశ్వర్,జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ బండి దేవదాస్ చారి, అత్తర్ అలీ, మల్యాల కరుణాకర్, జిల్లా కాంగ్రెస్ ఆఫీస్ ఇంచార్జ్ గౌలి సంజీవ్ కుమార్, జి ల్లా కాంగ్రెస్ ఆర్గనైజేషన్ ఇన్చార్జ్ బెజ్జంకి అనిల్ కుమా ర్, జవహర్ బాల్ మంచ్ జి ల్లా చైర్మన్ గుడిపల్లి నగేష్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ఉ పాధ్యక్షుడు సామ రూపేష్ రెడ్డి, శివాజీ కాంపై, అప్సర్ ఖాన్, జాదవ్ రాధేశం, రసూ ల్ ఖాన్, జిల్లా కాంగ్రెస్ నా యకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆదిలాబాద్ అభివృద్ధి పై బీ జే పీ ఎంపీ, ఎమ్మెల్యేల నిర్ల క్ష్యం

కేంద్ర నిధులు తీసుకురావడంలో విఫలం

రైతాంగ సంక్షేమం, ఆదివాసీల అభివృద్ధికి కేసీఆర్ పాల న ఆదర్శం

మాజీ మంత్రి జోగు రామన్న

జైనథ్, నవంబర్ 6,(ప్రజా జ్యోతి) రైతాంగం అనేక సమస్యలతో సతమతమవుతుంటే, మరోవైపు ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధి కూడా ముందుకు సాగడం లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న వి మర్శించారు. ఎన్నికల ముందు కేంద్రం నుంచి నిధులు తీసుకొచ్చి ఆదిలాబాద్‌ను అభివృద్ధి చేస్తామని హామీలు ఇచ్చిన బీజేపీ ఎంపీ, ఎమ్మెల్యేలు గెలిచిన తర్వాత ఆదిశగా కృషి చేయకుండా, కాంగ్రెస్ ప్రభుత్వం కమిషన్ల కోసం పనిచేయడం సరైన విధానం కాదని ఆయనఅన్నా రు.దీపావళి దండారి ఉత్సవాల్లో భాగంగా జైనథ్ మండలం బెల్గాం గూడా గ్రామంలో నిర్వహించిన దండారి ఉత్సవాలకు శుక్రవారం మాజీ మంత్రి జోగు రామన్న హా జరయ్యారు. ఆదివాసీలతో కలిసి దండారి వేడుకల్లో పా ల్గొని పండుగ వాతావరణాన్ని మరింత ఉత్సాహభరితంగా మార్చారు. ఈ సందర్భంగా మహిళలకు చీరలు పంపిణీ చేసి దీపావళి శుభా కాంక్షలు తెలిపారు. గ్రామానికి చేరుకున్న జోగు రామన్నకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హ యాంలో మాజీ ముఖ్యమం త్రి కేసీఆర్ గ్రామాల అభివృ ద్ధిపై ప్రత్యేక



దృష్టి సారించారని తెలిపారు. కొమరం భీమ్ ఆశా సాధనకు కేసీ ఆర్ ప్రభుత్వం ఏర్పడగానే మొట్టమొదటిసారి జోడగట్టి ప్రాంతంలో అధికారికగా కొమరం భీమ్ విగ్రహానికి ఘన నివాళులు అర్పించింది అన్నారు, ఆదివాసి సంస్కృతులు సాంప్రదాయాలు మరిన్ని తలాలకు స్ఫూర్తిని చ్చేలా 25 కోట్లతో జోడే ఘాట్ మ్యూజియం పనులను పూర్తి చేయడం జరిగిందన్నారు. అలాగే కొమరం భీం ఆశా సాధన ను కృషిచేస్తూ ప్రతి గ్రామానికి రహదారి సౌకర్యం కల్పించడంతో పాటు విద్య, వైద్య సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకు వచ్చారని గుర్తు చేశారు.ప్రస్తుతం ఎల్‌నినో ప్రభావం తో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, చనాక-కొరాట ప్రాజెక్టు ద్వారా పెన్‌గంగా పంప్‌హౌస్ నీటిని విడుదల చేయడంతో కొంతమే ర పంటలను కాపాడుకోగలిగామని పేర్కొ న్నారు. ఇది రైతుల పట్ల కేసీ ఆర్‌కు ఉన్న ముందుచూపు, రైతు సంక్షేమ ఆలోచనలకు నిదర్శనమని అన్నారు.ఆదివాసీ గ్రామాల్లో రహదా రుల అభివృద్ధితో



పాటు గతంలో కలుషిత నీటి కార ణంగా అనేక వ్యాధులు ప్రబలేవని, కేసీఆర్ ప్రభు త్వంలో మిషన్ భగీరథ ద్వారా శుద్ధి చేసిన తాగునీటిని గ్రామాలకు అందించి ప్రజల ఆరోగ్యానికి భరోసా కల్పిం చారని తెలిపారు. ఆదివాసీలకు భూమి పట్టాలు అందించి రైతు బంధు పథకం ద్వారా ఆర్థిక సహాయం అందించిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదేనని కొనియా డారు. వారి వ్యవసాయ భూముల్లో బోరుబావులు ఏర్పాటు చేసుకునేందుకు కూడా ప్రోత్సాహం అందించామని గుర్తు చేశారు.రైతు సంక్షేమం, ఆదివాసీల అభ్యున్నతి, గ్రామీణ అభి వృద్ధి కోసం కేసీఆర్ ప్రభు త్వం అమలు చేసిన పథ కాలు రానున్న తరాలకు కూడా స్ఫూర్తిగా నిలుస్తా యని జోగు రామన్న పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మార్శెట్టి గోవర్ధన్, లింగారెడ్డి, రామ్ రెడ్డి, పురుషోత్తం, నితిన్ రెడ్డి, సంతోష్ రెడ్డి, మద్దుల ఉషన్న, గణేష్ యా దవ్, వెంకన్న, భోజన్న, పొండ్రు వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక ఎస్టీ కమిషన్ ఏర్పాటు నిర్ణయం హర్షణీయం

గిరిజనుల హక్కుల పరిరక్ష ణకు ప్రత్యేక కమిషన్ అవ సరం

మాజీ ఎంపీ రాజ్ గోండు సే వాసమితి రాష్ట్ర అధ్యక్షుడు సోయం బాపూరావు

ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 6,(ప్రజా జ్యోతి) తెలంగాణలో గిరిజనుల హ క్కుల పరిరక్షణ, స్వయం ప్ర తిపత్తి కోసం ప్రత్యేక ఎస్టీ క మిషన్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయిం చ డం పట్ల గిరిజనుల హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం ఏర్పా టు తర్వాత తెలంగాణ రా ష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ జెయింట్ గా కమీషన్ ఏ ర్పాటు చేసింది. ఇంత వర కు జెయింట్ గానే కొన సాగింది. అయితే తాజాగాగు రువారం జరిగిన మంత్రి వర్గ సమావేశంలో ఎస్సీ, ఎస్టీ కమీషన్ లను వేర్వేరు గా ఏర్పాటు చేయాలని నిర్ణ యం తీసుకుంది. ఇక తెలం గాణ రాష్ట్రంలో ప్రత్యేక ఎ స్టీ కమీషన్ ఏర్పాటు కా నుంది. దీంతో గిరిజన సం ఘాలు హర్షం వ్యక్తం చేస్తు న్నాయి. మాజీ ఎంపీ, రాజ్ గోండు సేవాసమితి రాష్ట్ర అధ్యక్షుడు సోయం బాపూ రావు, ప్రధాన కార్యదర్శి మంగం విషం రావు హర్షం వ్యక్తం చేస్తూ ఓ ప్రఖటన విడుదల చేశారు. రాష్ట్ర మంత్రిమండలి తీసుకున్న నిర్ణయాన్ని రాజ్ గోండు సే వాసమితి స్వాగతిస్తున్నట్లు తెలిపారు.తెలంగాణలో గిరిజనుల సమస్యల పరి ష్కారం, హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం, సంక్షే మం కోసం ప్రత్యేకంగా ఎస్టీ కమిషన్ ఏర్పాటు చేయాలని తాము గతం నుంచే ప్ర భుత్వాన్ని కోరుతున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర మంత్రి మండలి తీసుకున్న నిర్ణ యం ఆదివాసుల హక్కుల పరిరక్షణకు దోహదపడు తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. స్వయం ప్రతిపత్తి, షెడ్యూల్డ్ ఏరియాల్లో ఆది వాసుల సమస్యల పరిష్కా రానికి ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలోని ఆదివాసీ, గిరిజన సమాజం ఎన్నో ఏళ్లుగా ఎదుర్కొంటు న్న భూమి, విద్య, ఉద్యోగ, వైద్యం, పోడు భూములు, అటవీ హక్కులు, రాజ్యాంగ పరమైన హక్కులు, సంక్షేమ పథకాల అమలులోని సమ స్యల పరిష్కారానికి ఎస్టీ క మిషన్ ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఆది మగిరిజన తెగలు ఎదు ర్కొంటున్న సమస్యలపైనా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సా రించాలని కోరారు.



ఎస్టీ కమిషన్‌కు చట్టబద్ధత కల్పించాలి

గిరిజనులపై జరుగుతున్న అన్యాయాలు, హక్కుల ఉల్లంఘనలు, వివక్ష, ప్రభు త్వ పథకాల అమలులోని లోపాలను పరిశీలించి బాధి తులకు న్యాయం అందిం చే లా ఎస్టీ కమిషన్ పని చేసే విదంగా చట్టబద్ధత కల్పిం చాలని వారు కోరారు. ప్రభు త్వం నియమించే కమిషన్ కు తగిన చట్టబద్ధమైన అధి కారాలు, స్వతంత్ర ప్రతిపత్తి కల్పించాలని, అవసరమైన సిబ్బందిని నియమించి ని ధులు కేటాయించాలని సూ చించారు. ముఖ్యంగా అట వీ అధికారులు, సిబ్బంది వే ధింపులతో అడవులను న మ్ముకుని జీవిస్తున్న ఆదిమ గిరిజనులు అనేక ఇబ్బందు లు ఎదుర్కొంటున్నారని తె లిపారు. ఆదివాసీ గిరిజను లకు ఇబ్బందికరంగా ఉన్న జీవో 49ను రద్దు చేస్తూ వి ధాన నిర్ణయం తీసుకోవాల ని కోరారు.

సీఎం రేవంత్‌కు కృతజ్ఞతలు

గిరిజనుల చిరకాల ఆకాంక్షకు సానుకూలంగా స్పందిం చిన తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వానికి, ముఖ్యంగా ము ఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర మంత్రిమండలికి రాజ్ గోండు సేవాసమితి తరపున సోయం బాపూరావు, మం గం విషం రావు కృతజ్ఞతలు తెలిపారు.

క్షేత్రస్థాయి పర్యటనతో పాలనా వ్యవస్థపై సమగ్ర అవగాహన పొందాలి

ట్రైనీ అఖిల భారత సర్వీస్ అధికారులకు జిల్లా కలెక్టర్ రాజర్షిషా సూచన

ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 6, (ప్రజాజ్యోతి) జిల్లాలో ఆరు రోజులపాటు కొనసాగిన అఖిల భారత సర్వీస్ అధికారుల క్షేత్రస్థాయి శిక్షణ కార్యక్రమం శుక్రవారంతో ముగిసింది. ఈ సంద ర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ముగింపు సమావేశంలో జి ల్లా కలెక్టర్ రాజర్షి షా ట్రైనీ అధికారులకు పలు సూచనలు చేశారు. ఐఏఎస్, ఐపిఎ స్, ఐఎఫ్ఓఎస్ తదితర అ ఖిల భారత సర్వీస్‌లకు చెందిన 18 మంది ట్రైనీ అధికా రులను ఆదిలాబాద్ జిల్లాకు కేటాయించారు. అక్టోబర్ 31న జిల్లాకు చేరుకున్న వీరు నవంబర్ 1 నుంచి 6వ తేదీ వరకు ఉమ్మడి ఆదిలా బాద్ జిల్లాలోని గ్రామీణ, ప ట్టణ ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించి క్షేత్రస్థాయి పరిస్థి తులను అధ్యాయనం చేశా రు.ఈ సందర్భంగా విద్య, వైద్యం, ఉపాధి, ఆసుపత్రులు, ఐసీడీఎస్, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరును పరిశీలించారు. స్థానిక ప్రజలు, ప్రజాప్రతి నిధులు, వివిధ శాఖల అధికారు లతో మాట్లాడి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రభుత్వ సేవల అమలుపై అ వగాహన పెంపొందించుకున్నా రు.ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షిషా మాట్లాడుతూ, క్షేత్రస్థాయి పర్యటన ద్వారా ప్రజల జీవన విధానం, స్థాని క పరిస్థితులు, ప్రభుత్వ పా లనా వ్యవస్థ, సంక్షేమ పథ కాల అమలుపై సమగ్ర అవ గాహన పొందాలని సూచించారు. గ్రామీణ, పట్టణ ప్రాం తాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న వాస్తవ సమస్యలను ప్ర త్యక్షంగా తెలుసుకోవడం భవిష్యత్తులో ప్రజలకు మరింత సమర్థవంతమైన, పారదర్శకమైన పాలన అందించేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, డీఆర్డీఏ పి డి రవీందర్ రాథోడ్, జిల్లా విద్యాశాఖ అధికారి మాధ వి, శిశు సంక్షేమ శాఖ అధి కారి మిల్కా, ట్రైనీ అధికా రులు తదితరులు పాల్గొన్నారు.



వరుస దారి దోపిడీలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరె

మహారాష్ట్రకు చెందిన ముగ్గురు నిందితుల అరెస్ట్.. మరో నిందితుడి కోసం గాలింపు

సంగారెడ్డి జిల్లాలో మూడు దారి దోపిడీ కేసులతో పాటు కర్ణాటకలోని హుమ్నాబాద్‌లో జరిగిన మరో దారి దోపిడీ కేసును ఛేదించిన సంగారెడ్డి పోలీసులు

ఎయిర్ పిస్టల్ (నకిలీ తుపాకీ), 2-కత్తులు, నేరాలకు ఉపయోగించిన ద్విచక్రవాహనం, ఇతర వస్తువులు స్వాధీనం

నిందితులపై మహారాష్ట్రలో గతంలోనూ పలు దొంగతనాలు, దోపిడీ కేసులు నమోదు.

జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

సంగారెడ్డి : జిల్లాలో నమోదైన వరుస దారి దోపిడీ కేసులను ఛేదించేందుకు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఆదేశాల మేరకు సీసీఎస్, జహీరాబాద్ సబ్ డివిజన్, సదాశివపేట పోలీసులతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, సీసీటీవీ ఫుటేజీ, సాంకేతిక పరిజ్ఞానం, ఇతర ఆధారాల సహాయంతో దర్యాప్తు చేపట్టి, జిల్లాలో నమోదైన మూడు దారి దోపిడీ కేసులతో పాటు కర్ణాటక రాష్ట్రంలోని బీదర్ జిల్లా హుమ్నాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో జాతీయ రహదారి ఔఱ-65 పై జరిగిన మరో దారి దోపిడీ కేసును ఛేదించడం జరిగింది. ఈ కేసులకు సంబంధించి మహారాష్ట్రకు చెందిన ముగ్గురు కరుడుగట్టిన నిందితులను అరెస్ట్ చేయగా, మరో నిందితుడు పరారీలో ఉన్నాడు.



లెప్రసీ కాలనీ వాసులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించాలి

గృహ స్థలాల సర్వే వేగవంతం చేసి, పక్కా ఇళ్ల నిర్మాణానికి చర్యలు చేపట్టాలి

జిల్లా కలెక్టర్ రాజర్షి షా



ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 6, (ప్రజా జ్యోతి) పట్టణంలోని లెప్రసీ కాలనీ నివాసితులకు కేటాయించి న గృహ స్థలాలను జిల్లా కలెక్టర్ రాజర్షిషా శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించా రు. ఈ సందర్భంగా కాలనీలో గృహ స్థలాల పురోగతి, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, తాగునీరు, విద్యు త్, డ్రైనేజీ, రహదారులు తదితర మౌలిక సదుపాయాలపై సంబంధిత అధి కారులతో సమీక్షించారు. అ నంతరం కాలనీ వాసులతో నేరుగా మాట్లాడి వారి సమ స్యలు, అవసరాలను అడిగి తెలుసుకున్నారు. గృహ స్థలాలకు సంబంధించిన సర్వే ప్రక్రియను వేగవంతంగా పూ ర్తి చేసి, అర్హులైన లబ్ధిదారులకు పక్కా గృహాల నిర్మాణం త్వరితగతిన చేపట్టేలా చర్యలు తీసుకోవాలని అధి కారులను ఆదేశించారు. కాలనీలో కనీస మౌలిక సదు పాయాలు నిరంతరం అందుబాటులో ఉండేలా చూడాలని స్పష్టం చేశారు. లెప్రసీ బాధితుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యతని స్తోందని, వారు గౌరవప్రద మైన జీవనం సాగించేలా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. నివాసితులకు క్రమం తప్పకుండా వైద్య సేవలు, అవసరమైన మందులు అందేలా ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో జ గదీశ్వర్ రావు, టౌన్ ప్లానింగ్ అధికారి సుమలత, తహ సీల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ అధికారులు, సర్వే సిబ్బంది, కాలనీ ప్రతినిధులు పాల్గొ న్నారు.

విద్యార్థుల్లో పరిశోధనాత్మక ఆలోచనలకు జిజ్ఞాస వేదిక

రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన ఐదు బృందాలకు బహుమతుల ప్రదానం

విద్యార్థులు క్షేత్రస్థాయి సమస్యలకు పరిష్కారాలు చూపేలా ప్రాజెక్టులు రూపొందించాలి జిల్లా కలెక్టర్ రాజర్షి షా





ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 6,(ప్రజా జ్యోతి) విద్యార్థుల్లో నూతన ఆలోచ నలు, పరిశోధనాత్మక దృక్పథం, ప్రశ్నించే తత్వాన్ని పెం పొందించేందుకు జిజ్ఞాస ప్రాజెక్టులు ఎంతగానో దోహద పడుతున్నా యని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. రాష్ట్రస్థాయి జిజ్ఞాస పోటీల్లో విశేష ప్రతిభ కనబరిచి బహుమతులు సాధించిన ఉమ్మడి ఆదిలా బాద్ జిల్లాకు చెందిన విద్యార్థులకు శుక్ర వారం స్థానిక ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో బహుమతి ప్రదానోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ ఐదు విజేత బృం దాలకు నగదు బహుమతుల చెక్కు లు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు తరగతి గదులకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో ప ర్యటించి, సమాజంలోని స మస్యలను అధ్యాయనం చే యాలని సూచించారు. చరి త్ర, గిరిజన సంస్కృతి, అడ వులు, వన్యప్రాణులు, గణి తశాస్త్రం, స్మార్ట్ హెల్త్‌కేర్ సిస్టమ్స్ వంటి విభిన్న అంశాలపై విద్యార్థులు రూపొందించిన ప్రాజె క్టులు అభినం దనీయమన్నారు. పుస్తక జ్ఞా నంతో పాటు సమాజ సమ స్యలను అన్ని కోణాల్లో విశ్లే షించి, వాటికి పరిష్కారాలు అన్వే షించే సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలని సూ చించారు. విద్యార్థుల పరిశో ధనలను జిల్లా స్థాయిలో మరింత ప్రోత్సహించి, వాటిని క్షేత్రస్థాయి సమస్యల పరిష్కారానికి ఉపయోగపడేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రాజెక్టుల రూపకల్పనలో ఎదురయ్యేలో పాలను గుర్తించి, ఎప్పటికప్పుడు సరిదిద్దుకుంటూ ముందుకు సాగాలన్నారు. చిన్నస్థాయి ప్రాజెక్టులతో ప్రారంభించి పీజీ, పీహెచ్‌డీ స్థాయిల వరకు పరిశోధనలను విస్తరించాలని సూచించారు. స్మార్ట్ ట్రాకింగ్ సిస్టమ్స్ వంటి వినూత్న ప్రాజెక్టులను ప్ర దర్శనలకే పరిమితం చేయకుండా కళాశాలల ఆధ్వ ర్యంలో క్షేత్రస్థాయిలో అమలు చేసి ఫలితాలు సాధించాలని పేర్కొన్నారు. ఆదివాసీ గూడేల్లో నెలకొన్న మూఢనమ్మకాలు, విద్యకు దూరమవుతున్న పిల్లల సమస్యలను గుర్తించి, స్వచ్ఛంద విద్యా అవగాహన కార్యక్రమాల ద్వారా పరి ష్కారానికి కృషి చేయాలని సూచించారు. పోటీల్లో సా ధించిన నగదు బహుమతు లను ఆయా ప్రాజెక్టుల అభివృద్ధి, విస్తరణకు వినియో గించాలని విజేతలకు సూ చించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాళ్లు డాక్టర్ జె. సంగీ త, డాక్టర్ అతీక్ బేగం, టి. ప్రతాప్ సింగ్, జిజ్ఞాస జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ అరుణ్ కుమార్, సూపర్‌వైజర్లు యోగలక్ష్మి, కట్ట రమేశ్, నర్సింగరావు, ఆర్. పృథ్వీరా జ్, స్రవంతి, అధ్యాపకులు జనార్దన్, జగ్రామ్, అంతర్వేది, ఆర్. సంతోష్ కుమార్, చక్రవర్తి, శ్రావణి, శ్రీధర్, జ్యో త్స్న, మంజుల, రమాకాం త్, రాజ్ కుమార్, రవికిరణ్, అష్రాఫ్ అలీ, శ్రావణ్ రాథో డ్, కరుణాకర్, శేఖర్, విజే త విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సమస్యలు దృష్టికి తెండి

మహిళలను కోరిన సిరికొండ సర్పంచ్



సిరికొండ, నవంబర్ 6,(ప్రజా జ్యోతి) గ్రామంలో ఉన్న సమస్యలు తమ దృష్టికి తెచ్చి పరిష్క రించడంలో తమ వంతు కృషి చేయాలని సిరికొండ సర్పంచ్ బొడ్డు దత్తాత్రేయ కోరారు. మహిళలతో మ మేకమై మహిళల సమస్య లు తెలు సుకుంటూ సిరి కొండ సర్పంచ్ బొడ్డు దత్తా త్రి ముందుకు వెల్తున్నారు. శుక్రవారం సిరికొండ గ్రామ పంచాయతీలో సిరికొండ మహిళా సంఘాలతో సమావే శమై గ్రామంలో రాబోయే కాలంలో ఏల్ నినో ప్రభావం, మహిళా సంఘంలో ఉన్నటువంటి రుణాల సక్రమంగా చెల్లించి ప్రభుత్వం అందిస్తు న్న మహిళలకు పథకాలను సద్వినియోగం చేసుకోవాల ని కోరారు. గ్రామంలో ఉన్న సమస్యలను ఏవైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని వాటిని పరిష్కరించడం జరుగుతుందని తెలియ జే శారు.

వాటర్ ప్లాంట్ వద్ద ఇంకుడు గుంతలను నిర్మించుకోవాలి

టైలర్స్, పోలీస్ కాలనీల్లో మురుగునీటి సమస్యకు చెక్

జిల్లా కలెక్టర్ రాజర్షిషా



ఆదిలాబాద్ టౌన్, నవంబర్ 6, (ప్రజా జ్యోతి) ఆదిలాబాద్ పట్టణంలోని 14వ వార్డు పరిధిలో ఉన్న టైలర్స్ కాలనీ, పోలీస్ కాల నీల్లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా శుక్రవారం విస్తృతంగా పర్య టించారు. స్థానికులతో ము ఖాముఖి మాట్లాడి అక్కడి సమస్యలను అడిగి తెలుసు కున్నారు. కాలనీలోని మిన రల్ వాటర్ ప్లాంట్ వద్ద ఇం కుడు గుంతల నిర్మాణాలు, కాలనీలో డ్రైనేజీ వ్యవస్థను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీ లించారు. మురుగునీటి కాలువలు సరిగా లేకపోవడం తో నీరు ఇళ్ల మధ్యలోనే నిలిచిపోతోందని ప్రజలు తెల పగా సమస్య శాశ్వత పరి ష్కారానికి టీ యూ ఎఫ్ ఐ డీసీ ద్వారా మొత్తం రూ. 2. 80 కోట్ల నిధులు మంజూ రై నట్లు వెల్లడించారు. 14వ వార్డులోని టైలర్స్ కాలనీ, పోలీస్ కాలనీల్లో సీసీ డ్రై న్లు, కల్వర్టుల నిర్మాణానికి రూ. 1 కోటి, అలాగే వార్డు పరిధిలో సీసీ రోడ్లు, సీసీ డ్రై న్లు, కల్వర్టుల నిర్మాణానికి మరో రూ. 1.80 కోట్లు మంజూరయ్యాయని ఆయన స్పష్టం చేశారు. టెండర్ ప్ర క్రియ కారణంగా కొంత జాప్యం జరిగిందని, వెంటనే డ్రైనేజీ లెవెల్స్ సరిచూసు కుంటూ ఎక్కడా నీరు నిలవకుండా పకడ్బందీగా పను లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనం తరం కలెక్టర్ మాట్లాడుతూ ఇళ్ల నుంచి వచ్చే వృథా, మురుగు నీరు రోడ్లపైకి రా కుండా ప్రతి ఇంటి ఆవరణలో తప్పనిసరిగా ఇంకుడు గుంత నిర్మించుకోవాలని, దీనిద్వారా భూగర్భ జలాలు పెరుగు తాయన్నారు. బోరునీరు కలుషితమై రంగు మారుతోందని స్థానికు లు తెలు పగా, వెంటనే మెకానిక్‌ల సాయంతో ఆబోర్లను ఫ్లషిం గ్ చేయించి శుభ్రం చేయిం చాలని సూచించారు. ఈ క్షే త్ర పరిశీలన లో మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, మావల తహసిల్దార్ వేణు, స్థానిక కౌన్సిలర్ వెంకటేష్, మున్సిపల్ ఇంజనీరింగ్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నా రు.